నవతెలంగాణ
వరంగల్-ములుగు
బుధవారం అక్టోబర్ 23, 2024

నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతులు

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

భవన నిర్మాణాల కోసం నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌లు, భవన నిర్మాణాల అనుమతుల కోసం పలువురు దరఖాస్తు చేసిన నేపథ్యంలో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ మంగళవారం నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని ఎక్సైజ్ కాలనీ, వడ్డేపల్లి, మడికొండ, ఎల్బీనగర్, దేశాయిపేట ప్రాంతాల్లో నిర్మిత ప్రాంతాలను కమిషనర్ పరిశీలించి నిర్మాణాల కోసం నమోదు చేసిన కొలతల వివరాలు క్షేత్రస్థాయిలో కొలతలు వేసి నిర్ధారణ జరిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సరైన ధృవ పత్రాలు నమోదు చేసిన కొలతలు క్షేత్రస్థాయిలో కొలతలతో సరిపోతే అనుమతులు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎర్షాద్ పాల్గొన్నారు.

ఈ నెల 29,30న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)



ఏటూరునాగారంలో రానున్న నవంబర్ నెలలో 29,30న రెండు రోజుల పాటు నిర్వహించే సీపీఐ(ఎం) రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ(ఎం) మండల మహాసభను ఎండీ యాకుబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై దేశంలో బీజేపీ అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సంస్కరణలను వేగవంతం చేస్తూ పబ్లిక్ రంగా ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరంతరం సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలు చేపడుతుందని, జిల్లాలో ప్రధానంగా పోడుసాగుదారులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా రైతులకు గోదావరి నుండి సాగునీరు అందించాలని, జిల్లాలో ఫారెస్ట్ రెవెన్యూ మధ్యన ఉన్న వివాదాస్పద భూమి 40వేల ఎకరాలకు పైగా జిల్లాలో కొనసాగుతున్నదని, ఈ సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అరుణ్, వసంత, నాగయ్య, యాకుబ్, చిటమట రమేష్, బండారి నరసింహులు, బోట కృష్ణ, బైరబోయిన విష్ణు, రామ్మూర్తి పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధి కోసం కృషి చేయాలి

జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ

నవతెలంగాణ-చెన్నారావుపేట



చెన్నారావుపేట సొసైటీని జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ సందర్శించారు. మంగళవారం ఆమె సొసైటీని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. రైతులకు రుణమాఫీకి సంబంధించిన రుణాలను సక్రమంగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీకి సంబంధించిన రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సొసైటీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, పాలకవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నూతన రుణాలకు సంబంధించిన వాటిపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి సొసైటీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది జిల్లా సహకార శాఖ అధికారిని నీరజకు పూలబొకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ నోడల్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్టర్ ఈగ వెంకటేశ్వర్లు, చెన్నారావుపేట ఎస్‌బీఐ మేనేజర్ మోహన్‌కాంత్, సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సొసైటీ సీఈవో చిట్టె రవి, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, జున్నుతుల రమాదేవి మహేందర్‌రెడ్డి, మజ్జిగ రాంబాబు, మహమ్మద్ బషీర్, బానోతు పూల్‌శంకర్, ఇస్లావత్ గోపి పాల్గొన్నారు.

'టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి'

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పీఆర్టీయుపిఎస్ మండల అధ్యక్షులు కే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పీఆర్టీయు టీఎస్ అధ్యక్షులు వేం యాకూబ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పసర, ఆశ్రమ పాఠశాలలు కర్లపల్లి, ప్రాజెక్టు నగర్, సందర్శించి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఓటరు నమోదు కోసం ఫామ్స్ ఇచ్చి సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు టీఎస్ ప్రధాన కార్యదర్శి తులసిరామ్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీరాములు పల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రజలు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని మంగళవారం మచ్చాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో రమేష్ కళాబందం వాళ్ల హెచ్ఐవీ ఎయిడ్స్ మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్ సంస్థ లింక్ వర్కర్ భూక్య రాము పాల్గొన్నారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని వివరించి, హెచ్ఐవీ ఎన్ని మార్గాలుగా వస్తుందనే విషయంపై కళాజాత బృందం వాళ్లతో ప్రజలకు అవగాహన కల్పించారు.

రూ.3 లక్షల ఇన్సూరెన్స్ అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట

మరణించిన కుటుంబ నామినికి రూ.3లక్షల రూపాయలను ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ మోహన్‌కాంత్ మంగళవారం అందజేశారు. మండలంలోని తిమ్మరాయిపహాడ్ గ్రామానికి చెందిన దాసరి బాలస్వామి చెన్నారావుపేట ఎస్‌బీఐలో క్రాప్‌లోన్ తీసుకునే సమయంలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేశారు. ఈ క్రమంలో బాలస్వామి అకాల మరణంతో మతిని భార్య దాసరి రత్నమేరికి ఎస్‌బీఐ మేనేజర్ మోహన్‌కాంత్‌కు విన్నవించగా రూ.3లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కట్టాస్వామి, క్యాషియర్ నవనీతాచారి, బ్యాంక్ సిబ్బంది సదిరం రాజు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయిన వరి పంటల పరిశీలన

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ధర్మరావుపేటరైతులు నకిలీ వరి ధాన్య విత్తనాలతో పంట నష్టపోయామని గత కొద్ది రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం విధితమే. నకిలీ విత్తనాలతో సాగు చేసిన వరి ధాన్య పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరి గొలుసులను పూర్తిస్థాయిలో పరీక్షించిన అనంతరం సమగ్ర నివేదికలను వ్యవసాయ శాఖ అధికారులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరి జన్యు శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న,సేద్య విభాగపు ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ నాగభూషణం, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్, వ్యవసాయ సహాయ సంచాలకులు, నర్సంపేట, కె. దామోదర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి అంకుష్ వలీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

రాయపర్తి మండలంలోని పేర్కవేడుకు చెందిన గారే కమలాకర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు కమలాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పర్వతగిరి మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బూర శ్యామ్, సీనియర్ నాయకులు జంగిలి యాకయ్య, మాజీ ఎంపీటీసీ దబ్బేట యాలాద్రి, నవీన్, కాంగ్రెస్ నాయకులు అలువాల వేణు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న 'చంద్రమోహన్'

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన పెండోట రామ్మోహన్ కుమారుడు చంద్రమోహన్ ములుగు జిల్లా కేంద్రంలో ప్రైవేటు డెలివరీ సంస్థ నిర్వహిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో నెంబర్ మిస్టేక్‌తో తన ఫోన్ పేకు రూ.15వేల రూపాయలు అకౌంట్‌లో జమ అయ్యాయి. తన ఎకౌంట్లో పొరపాటున జమ అవడం గమనించిన చంద్రమోహన్‌కు చేవెళ్ల మండల కేంద్రానికి చెందిన వ్యక్తి ఫోన్ చేసి వివరాలు చెప్పగా తిరిగి అతని అకౌంట్‌కు డబ్బులు పంపించి నిజాయితీని చాటుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, స్నేహితులు చంద్రమోహన్‌ను అభినందించారు.

కొనుగోలు కేంద్రాలకు పత్తిని ఆరబెట్టి తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



రైతులు పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేటప్పుడు ఆరబెట్టి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024-25 సంవత్సరానికి మార్కెట్ సీజన్ ఖరీఫ్ పత్తి మార్కెటింగ్ సీజన్ సిసిఐ వారిచే ప్రతి కొనుగోలు చేయించుట గురించి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పత్తిని 8శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఇంటివద్ద నుండి తెచ్చేటప్పుడు పత్తిని ఆరబెట్టి తేవాలని సూచించారు. తేమ లేకుండా తేవడంతో ప్రభుత్వ మద్దతు ధర రూ.7521తో సీసీఐ కొనుగోలు చేసుకుందని తెలిపారు. పత్తి విక్రయాల సమాచారం తెలుసుకునేందుకు వీలుగా ఈ సీజన్లో మార్కెట్ అధికారులు సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంతో పత్తిని ఎక్కడ, ఎంత మొత్తం విక్రయించాలి, డబ్బులు ఎప్పుడు బ్యాంకులో జమ చేస్తారనే సమాచారం కోసం రైతులు ఇబ్బందులు పడేవారని, పత్తి క్రయవిక్రయాల్లో అక్రమాలను అరికట్టడంతో పాటు, రైతులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. రైతులు వాట్సాప్ నెంబరును నమోదు చేసుకొని 'హాయ్' అని సందేశం పంపడంతో పాటు తమ ఆధార్కార్డు నమోదు చేస్తే కావాల్సిన సమాచారం తెలుసుకునే అవకాశం ఉందన్నారు. రైతులు 88972 81111నెంబరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడిన వారికే గుర్తింపు : సీతక్క

రాబోయే రోజుల్లో జిల్లాకు మరిన్ని నామినేటెడ్ పోస్టులు
జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బానోత్ రవి బాధ్యతలు
శుభాకాంక్షలు తెలిపిన సీతక్క

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్‌లో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న బానోత్ రవి చందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జెండా మోసిన ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత నాదని ప్రతి ఒక్క నాయకుడు ప్రజల్లో ఉండాలని, ప్రజలకు మన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. దీపావళి లోపు రూ.2లక్షల రుణమాఫీతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారంచుట్టబోతున్నామని, ఇందిరమ్మ కమిటీలో ఉన్న వాళ్ళు అర్హులను గుర్తించాలని, రాబోయే రోజుల్లో రాష్ట్ర కార్పొరేషన్ పదవులతో పాటు డైరెక్టర్ పదవులు, ములుగు మార్కెట్ కమిటీతో పాటు ఏటూరునాగారం కొత్త మార్కెట్ కమిటీ పదవులు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తించి పదవులు ఇస్తుందన్నారు. అనంతరం నూతన గ్రంథాలయ చైర్మన్ రవి చందర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎండీ రియాజ్, శాప్ చైర్మన్ శివసేనరెడ్డి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ఎన్నికల ఇంచార్జీ కుచన రవళిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపన నిర్మితం కావాలి

నవతెలంగాణ -నర్సంపేట



మాదక ద్రవ్యాల రహిత సమాజం నిర్మితం కావాలని నార్కోటిక్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ అన్నారు. మంగళవారం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ , నార్కోటిక్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, సురేష్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పీపీటీ ప్రెజెంటేషన్‌తో యువత మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత, విద్యార్థుల జీవితంలో ఎలాంటి అనర్థాలు పాలవుతారో వివరించారు. ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. క్షణికానందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్, హెల్ప్ లైన్ నంబర్ 1933కు సమాచారం తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, అధ్యాపక బందం డాక్టర్ కే. సత్యనారాయణ, డాక్టర్ సోమయ్య, డాక్టర్ బీ. సత్యనారాయణ, డాక్టర్ రాంబాబులు పాల్గొన్నారు.

పారిపోయిన విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగింత

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)



విద్యార్థుల ఆలోచనను అభిరుచులను అనుసరిస్తూ వారిని పాఠశాలల్లో చేరిపించాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన జజ్జరి ఆనంద్ సుమలతలు వారి కుమారుడైన ముఖేష్ 11ఏండ్ల అనే విద్యార్థిని స్థానిక స్పోర్ట్స్ పాఠశాలలో ఈ నెల 21న చేర్పించారు. మంగళవారం ఉదయాన్నే పాఠశాలలో అల్పాహారం తిన్న విద్యార్థి ఎవరికి చెప్పకుండా పాఠశాల నుండి పారిపోయాడు. అతడు పారిపోతుండగా అజయ్ అనే కానిస్టేబుల్ చూసి ఆ పిల్లవాడిని దగ్గరికి తీసుకొని ఎస్ఐకి అప్పగించారు. ఆ విద్యార్థి ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్న ఎస్ఐ అతని తల్లిదండ్రులను అప్పగించారు. పారిపోతున్న విద్యార్థిని పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి అప్పగించినందుకు కానిస్టేబుల్‌ను ఎస్సై అభినందించారు.

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజ అన్నారు. మండలంలోని ఝల్లి హైస్కూల్, ఝల్లి ప్రాథమికపాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల అమీనాబాద్, కె.జి.బి.వి.పాఠశాల, ఎంఆర్‌సి కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్శనలో ఉపాధ్యాయుల డైరీలు, విద్యార్థుల హాజరు రిజిస్టర్, ఎఫ్.ఎల్.ఎన్. ప్రోగ్రాంలకు సంబంధించిన రికార్డ్స్, బేస్‌లైన్, లిప్ పరీక్షలకు సంబంధించిన రిపోర్ట్స్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా సుజన్‌తేజ మాట్లాడుతూ పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బైరి సరళ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జగన్మోహన్, నాగేంద్రచారి, జ్యోతి, ఈర్యా కుమారస్వామి, రవి, యశోద, రజిత, తేజస్విని, స్వప్న ఎంఆర్‌సి సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పీ సంపత్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

కొమరం భీం జయంతి వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇంద్రనగర్‌లో, మంగళవారం ఆదివాసి పోరాటయోధుడు కొమరం భీమ్ జయంతి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. మొదట కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొమురంభీం ఆశయాలు సేవలను విద్యార్థులకు వివరిస్తూ అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఇందిరానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోలం కష్ణయ్య, ఉపాధ్యాయులు పద్మజ, ఆర్ కవిత, శ్రావంత్‌తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విధులకు హాజరు కాని ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్తూరు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు అబ్దుల్ అలీ మూడేండ్లుగా పాఠశాలకు విధులకు వెళ్లకుండా ఉంటున్నాడని, అతనిపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తూరు పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే చేశారు. అబ్దుల్ అలీ కొత్తూరు గ్రామంలో పోస్టింగ్ ఉంటే డీఈఓ ఆఫీసులో డిప్యూటేషన్‌పై డ్యూటీ చేస్తున్నట్లు రికార్డులో ఉన్నారని మండిపడ్డారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు పరిశీలించి ఆ ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-ఖానాపురం

అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి గేదే మృతి చెందిన సంఘటన మండలంలోని అయోధ్యనగర్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు అందించిన వివరాల ప్రకారం.. శ్రీరామోజు రుక్మాచారి వత్తిరీత్యా గేదెలు పెంపకం చేసి పాలు అమ్ముకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఢీ-ఫ్లోరైడ్ రిజర్వాయర్ వద్ద కొందరు వ్యక్తులు బోరు మోటర్ల కోసం తక్కువ ఎత్తులోనే విద్యుత్ వైర్లను అమర్చారు. మంగళవారం మేత కోసం వెళ్లిన గేదె ప్రమాదశాత్తు విద్యుత్ వైర్లకు తగిలి విద్యుత్‌షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందిందని వాపోయాడు. బోరుమోటర్ యజమానుల అజాగ్రత్త వల్లనే ప్రమాదం జరిగిందని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృతి చెందిన గేదె సుమారు రూ.50వేల విలువ ఉంటుందని లేఖలో పేర్కొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తిథి భోజనం సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బైరి తిరుపతి అమ్మ జ్ఞాపకార్థం అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డి, ఏపీసీ చైర్మన్ నీరటి జ్యోతి, ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిణి, రామస్వామి, నవీన్ ,ప్రసాద్, లలిత, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్లాగ్ డే

నవతెలంగాణ-నర్సంపేట



పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ఫ్లాగ్ డే నిర్వహించారు. మంగళవారం జాగృతి పోలీస్ కళా బందంచే బస్టాండ్ ఆవరణంలో అమర పోలీసులను స్మరించుకుంటూ పాటల పాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట సీఐ రమణమూర్తి, ఎస్ఐ అరుణ్, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

టీపీయూఎస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టీపీయూఎస్ ఆధ్వర్యంలో మంగళ వారం మండలంలోని పలు పాఠశా లల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ గౌరవాధ్యక్షుడు పిన్నింటి బాలాజీ రావు, తపస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి రమణయ్య మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పది నెలలకు పైగా ఎదురు చూస్తున్నా ఉపాధ్యాయులు నిరాశకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 28వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల్లో సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాల సమర్పణ, నవంబర్ 5న వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా, నవంబర్ 23న ఇందిర పార్క్ వద్ద రాష్ట్రస్థాయి మహాధర్నాను చేపడుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం తేజావత్ జయ, ఉపాధ్యాయులు సునీత, కె సంతోష్‌కుమార్, రాగి శశిధర్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఉదయ్‌కుమార్, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్‌కుమార్, రమాదేవి, వ్యాయామ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

ఎంజీఎంలో రెండు బయో మెట్రిక్ మిషన్లు అపహరణ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో గుర్తు తెలియని వ్యక్తులు రెండు బయోమెట్రిక్ మిషన్లు అపహరించారని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ మిషన్లు అపహరించబడ్డాయని తమ దృష్టికి రాగా వెంటనే స్థానిక మటవాడ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీసీ ఫుటేజ్‌ని పరిశీలించగా ఒక వ్యక్తి బ్యాగ్‌లో తీసుకు వెళుతున్నట్లుగా తేలిందన్నారు. బయోమెట్రిక్ మిషన్లు అపహరించడానికి సంబంధించిన సెక్యూరిటీ గార్డ్సు ప్రమేయం ఉన్నదా అనే విషయం విచారణలో తేలుతుందని ఆయన తెలిపారు. ఈ సంఘటన గురించి ఔట్‌సోర్సింగ్ సంస్థకు వైద్యాధికారులు నోటీసులు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

మల్టీపర్పస్ వర్కర్లకు శిక్షణ పూర్తి

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని గ్రామాల్లో పారిశుధ్య, నీటి వసతుల కోసం మిషన్ భగీరథ శిక్షణలో భాగంగా మల్టీపర్పస్ వర్కర్స్ నాలుగు రోజులుగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. గ్రామ మంచినీటి సహాయకులుగా మోటార్, పంపింగ్ తదితర బాధ్యత పనులపై గత నాలుగు రోజులుగా మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణనిచ్చినట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. శిక్షణలో మిషన్ భగీరథ డీఈ అజహర్ సయ్యద్, రాజేష్, వంశీ, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు భూక్య నరేష్, వంగల శ్రీనివాస్, గజ్జల శివరాజు, పిట్టల రాజ్ కుమార్, మోహన్, యకాచారి, హెల్పర్లు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-ఖానాపురం



చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని మండలంలోని ఐనపెల్లి గ్రామ సమీపంలో పోలీసులు మంగళవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎస్సై సీహెచ్ రఘుపతి సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో బుధరావుపేట సమీపంలోని అయన పెల్లి గ్రామంలో కల ఐటిఐ విజేత కళాశాల సమీపంలో అనుమానస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులను ఆధీనంలోకి తీసుకొని విచారణ చేశారు. దీంతో వారి దగ్గర సుమారు 7కిలోల 760 గ్రాముల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వారు అప్కా నాగేశ్వర్ (42),నుప కృష్ణ (25)గా గుర్తించి ఇరువురు కొత్తగూడెం మండలానికి చెందిన వారిని తెలిపారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి వరంగల్ నగరానికి తరలిస్తున్న క్రమంలో పట్టుబడినట్లు తెలిపారు. గంజాయి విలువ సుమారు 1,94,000 రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన గంజాయి సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భూక్య జంపన్న ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు

నవతెలంగాణ-ములుగు

భూక్య జంపన్న ఆధ్వర్యంలో రెండో సారి నిర్వహించిన మెగా ఉచిత కంటి శిబిరంలో భాగంగా 104మంది నిరుపేదలకు కంటి ఆపరేషన్లు విజయవంతం చేశారు. జంపన్న ట్రస్ట్ ప్రారంభించిన అతికొద్ది కాలంలోనే ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుంది. నిరుపేదల కు తనవంతు సహకారం అందించాలన్నదే లక్ష్యంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కంటి పరీక్షలు చేయించారు. కంటికి ఆపరేషన్ చేయించుకున్న వద్ధులు,మహిళలుమాట్లాడుతూ జంపన్న అందించిన సహకారం మేము జీవితంలో మర్చిపోలేమని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోరుగుట్టతండా గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఇందిరమ్మ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కళ్యాణ్‌కుమార్ మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చేర్చేలా తమవంతుగా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హచ్య నాయక్, సురేందర్, ఈర్య నాయక్, భోద్య నాయక్, గ్రామ యూత్ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సహాయకులకు శిక్షణ : ఏఈ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని గ్రామాల మిషన్‌భగీరథ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నట్టు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రణధీర్ తెలిపారు. శిక్షణా కార్యక్రమం 23నుంచి 26వరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ మీటింగ్‌హాల్‌లో నిర్వహించనునుట్టు పేర్కొన్నారు. కార్యక్రమానికి నర్సంపేట డివిజన్, జిల్లా స్థాయి ఇంజనీరింగ్ అధికారులు హాజరవుతారని తెలిపారు.

విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థులను విద్యలో ప్రావీణ్యం పొందేలా శిక్షణనిచ్చి, సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదర్శ పాఠశాలల సొసైటీ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి అన్నారు. నెక్కొండ ఆదర్శ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల అర్ధ వార్షిక పరీక్షల ఫలితాలను ఆయన పరిశీలించి సంతప్తి వ్యక్తం చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎంఓ మంజరి, ఏఏంవో రవికుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్ కుమార్, ఇన్చార్జ్ రవిశంకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో వేలేరు యువకులు



నవతెలంగాణ-వేలేరు

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని రాజరాజేశ్వరి కళ్యాణ వేదికలో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. వేలేరు ఎస్ఐ ఎ.సురేష్ ఆధ్వర్యంలో యువకులు, పోలీస్ అధికారులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్దీ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్, ఇన్స్పెక్టర్లు కిషన్, పులిరమేష్, ఎంజీఎం రక్తనిధి ఇంచార్జ్ ఆశతోపాటు ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-పరకాల

పరకాల మున్సిపాలిటీ పరిధిలో పూర్వ ఏబీవీపీ కార్యకర్త ఎండి.మజార్ వారంరోజుల క్రితం ప్రమాదంలో మరణించారు. అత డికి ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులను పర కాల 9వవార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి కలిసి వారిని పరామర్శించి. అనంతరం వారి కుటుంబ సభ్యులకు బియ్యం అలాగే ముఖ్యాంశాల సరుకులు అందజేశారు. అలాగే ఎవరైనాదాతలు ఉంటే వారికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షహనా, దిలీప్, మహమ్మద్ షఫీ, ఆలీ, రా జేష్, బూత్ అధ్యక్షుడు కపేందర్‌రెడ్డి, దాసరి రవి, క్యాథమ్ రమేష్, కుర సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ ఎంపికలు వాయిదా

నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

ఈనెల 25న నిర్వహించాల్సిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 19 బాలబాలికల అథ్లెటిక్స్ ఎంపికలు నవంబర్ 11న నిర్వహించనున్నట్లు డైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ మంగళవారం తెలిపారు. అనివార్య కారణాల వలన పోటీలను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తప్పని సరిగా ఆధార్‌కార్డు, లేటెస్ట్ బోనఫైడ్,ఎస్ఎస్‌సి మెమో జిరాక్స్‌ల పై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపాల్ సంతకం చేయించుకొని, నవంబర్11న ఉదయం 8 గంటలకు హనుమకొండలో జేఎన్ఎస్‌లో హాజరుకావాలని సూచించారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల పంపిణీ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థులకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు శేఖర్‌బాబు, రేణుక, సుజాత, లక్ష్మీబాయి, గీత, కుమారస్వామి, రంజిత్ కుమార్, ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అసైన్డ్ భూమి పట్టాదారులకు నోటీసులు

- ఇసుక అక్రమ రవాణాదారులకు లీజునే కారణం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని 73 సర్వే నంబర్‌లోని అసైన్డ్ భూమి పట్టాలు పొంది సాగుచేయకుండా ఇసుక అక్రమ రవాణాదారులకు లీజుకు ఇచ్చారనే ఆరోపణల మేరకు, సంబంధించిన రైతులకు మంగళవారం తహసీల్దార్ జగత్ సింగ్ నోటీసులు జారీ చేశారు. రెవెన్యూఅధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ సర్వే నంబర్లో 11.27 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని గతంలోనే నిరుపేదలకు వ్యవసాయం నిమిత్తం సాగు చేసుకునేందుకు, అసైన్డ్ పట్టా సర్టిఫికెట్స్ అందించారు. అయితే గ్రామ శివారులో గల వాగుకుంట భూమి పొందిన లబ్ధిదారుడు సంవత్సరంలోపు వ్యవసాయ భూమిగా మార్చి సాగుచేయాలి. అలాగే ఆ భూమిని సైతం అసైన్డ్ లబ్ధిదారుడు మాత్రమే అనుభవించాలి. లేనియెడల ఈ భూమి అసైన్డ్ పట్టా సర్టిఫికెట్స్ రద్దు చేసి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం ఉంది. కానీ ఈ భూమిని పొందిన అసైన్డ్ లబ్ధిదారులు భూమిని సాగు చేయకుండా, ఇసుక అక్రమ రవాణాదారులకు లీజుకు ఇచ్చి ఇందులో మట్టిని తవ్వి, మట్టిలో నుంచి ఫిల్టర్ చేసి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కొన్నేళ్లుగా వెల్లువెత్తుతున్నాయి.ఈ విషయంపై దృష్టి సారించిన రెవెన్యూ అధికారులు విచారణ జరిపి సర్వే నెంబర్ 73 భూమిలో అక్రమ ఇసుక రవాణా జరుగు తుందని నిర్ధారించారు. అసైన్డ్ భూమిని లీజుకు ఇచ్చి అక్రమ మార్గాలకు వినియోగించడం సరికాదన్నారు. కావున అసైన్డ్ భూ మిని తిరిగి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎందుకు స్వాధీనం పరుచుకోకూడదో 7రోజుల్లో సంజాయిషీఇవ్వాలని, లేనియెడల ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ని బంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సదరు నోటీసుల్లో స్పష్టం చేశారు. కాగా ఈ భూముల్లో అక్రమ ఇసుకరవాణా కొన్నేళ్లుగా యథేచ్ఛగా సాగుతుందని, అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) ధర్నాలో జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దర్గా ప్రాంతంలోని రైల్వే బ్రిడ్జిలను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. మంగళవారం 48 డివిజన్ దర్గా ప్రాంతంలోని రైల్వే బ్రిడ్జిలను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో దర్గా ఏరియా కార్యదర్శి తొట్టె మల్లేశం అధ్యక్షతన మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొట్ల చక్రపాణి మాట్లాడుతూ,నిత్యం రద్దీగా ఉండే దర్గా ప్రాంతంగుండా భట్టుపల్లి, కడిపికొండ, అమ్మవారిపేట, మామునూరు, వరంగల్ వెళ్లే ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని, ఈ ప్రాంత రైల్వే లైన్ల ద్వారా రోజు 150 రైళ్ల వరకు రాకపోకలు సాగిస్తుంటాయని, రైళ్ల రాకపోకల సందర్భంగా రైలుగేటు వేయడం వలన ఒక్కోసారి గంటకుపైగా ఆపివేయడం వలన ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా అత్యవసర పనుల మీద హాస్పిటల్స్, స్కూల్ విద్యార్థులు, ప్రైవేట్ షాపింగ్ మాల్స్, నిట్ లో పనిచేసే కార్మికులు సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఒక్కోసారి పనులు మానివేసి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతిరోజు ప్రయాణం చేసే స్థానిక గాంధీనగర్, ఇందిరానగర్, బియాభానినగర్, పవన్‌నగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించి బడ్జెట్ రాలేదని సాకుతో మధ్యలో ఆపివేశారని వెంటనే నిధులు మంజూరు చేసి ఆ బ్రిడ్జిని పూర్తిచేయాలని, ఆ ప్రాంతానికి అండర్ బ్రిడ్జి మంజూరైనా నేటికీ దానిని ప్రారంభించలేదని దానికి ఉన్న సమస్య లను వెంటనే పరిష్కరించి అండర్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఈ ప్రాంతవాసుల సౌకర్యార్థం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆవిధంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు ప్రత్యేక చొరవ చూపాలని లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో సీపీఐ(ఎం) కా జీపేట ఇంచార్జ్‌కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, పోతరబోయిన సర్వయ, సంటి రవి, కస్తూరి రాజు, మేక మల్ల బాబు, పస్తం లక్ష్మణ్, మంద వెంకట్, గద్దల వీరస్వామి, దామెర రవి, ఎండి మున్నా, యూసఫ్, రమేష్, సురేష్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

కేయూ వీసీకి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అభినందనలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయానికి టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మంగళవారం కేయూ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్ సలహాదారులు డాక్టర్ గడ్డం కృష్ణ,అధ్యాపకులు డాక్టర్ బండివేణు, యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు రవీందర్, రాజు, పెండ్యాల రాజు జిల్లా సెక్రెటరీ సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ అధ్యాపక బృందం ఆధ్వర్యంలో...

కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్‌గా ప్రొఫెసర్ కే.ప్రతాప్‌రెడ్డి నియమాకమైన సందర్భంగా వీసీ ఛాంబర్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ విభాగానికి చెందిన డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ గాదే సమ్మయ్య, ప్రొఫెసర్ జనపరెడ్డి కృష్ణవేణి బోర్డ్ ఆఫ్ చైర్‌పర్సన్, ప్రొఫెసర్ ఎన్.ప్రసాద్, ప్రిన్సిపాల్ అండ్ హెడ్ డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సాయదా, ప్రొఫెసర్ వై నరసింహ రెడ్డి పుష్పగుచ్ఛము శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారానికి కృషి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

ఎమ్మెల్సీగా ఐదున్నర సంవత్సరాల కాలంలో అనేక ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారానికి కృషి చేశానని నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని వివిధ విభాగాలను సందర్శించి అధ్యాపకులను కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలిసి ఉపాధ్యాయ ఓటరుగా నమోదు చేసుకోవాలని మళ్లీ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా అధ్యాపకులను కోరారు.అధ్యాపకుల సమస్యల గురించి శాసన మండలిలో పలుమార్లు ప్రస్తావించానని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి అనేక సమస్యలు తీసుకెళ్లి కొన్ని పరిష్కారం అయ్యాయని మళ్లీ గెలిపిస్తే మళ్లీ మిగతావి కూడా పరిష్కారం చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే డీఏలను ప్రకటించాలని, పిఆర్సీ కమిటీ నివేదికను తెప్పించుకోవాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, గురుకుల పాఠశాలల సమయం పనివేళలు మార్చాలని, గురుకుల పాఠశాలలో కేర్ టేకర్లను నియామకం చేయాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ప్రకటించాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ఈ సందర్భంగా నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. గత ఐదున్నరేళ్లుగా ఎమ్మెల్సీగా ఉపాధ్యాయ , విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30శాతం ఫిట్మెంట్‌సాధనలో, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల సాధనకు, గత 11 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, అలాగే కేజీబీవీ ఉపాధ్యాయుల బదిలీలు జరగడానికి ఎంతో కషి చేయడం జరిగిందని ఈ సందర్భంగా నర్సిరెడ్డి గారు అన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే మిగతా సమస్యల పరిష్కారం కోసం తాను రాజీలేని పోరాటం చేస్తానని సందర్భంగా నర్సిరెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌కుమార్‌లోథ్, బాధ్యులు గడ్డం కృష్ణ, టీఎస్‌యూటీఎఫ్ హన్మకొండ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్ రాజు, పెండెం రాజు జిల్లా కార్యదర్శి కే.సదానందం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతకు చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లారోడ్డు భద్రత కమిటీ ఛైర్మన్ పి. ప్రావీణ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో రోడ్లు, భవనాలశాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ డీఆర్ఎస్‌సి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బీ, పోలీస్,రవాణా,మున్సిపల్, ఆర్టీసీ, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలుచోటు చేసుకున్న ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణాల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. వరంగల్ ఎన్ఐటీ తో ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ సురేష్ బాబు, డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు కిషోర్ కుమార్, దేవేందర్ రెడ్డి, తిరుమల్, సత్యనారాయణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిరంతర పోరాటం

నవతెలంగాణ-పరకాల

దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) నిరంతరం ప్రజా ఉద్యమాలను చేపడుతుందని, ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లాకమిటీ సభ్యులు డి.తిరుపతి పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలో రెండో వార్డులో సీపీఐ(ఎం) శాఖ మహాసభలు నిర్వహించారు. సీపీఐ(ఎం) శాఖకార్యదర్శి బొచ్చు కళ్యాణ్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. జాతీయ ఉద్యమ పోరాటంలో కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాటాలు నిర్వహించాలని, ఆనాటి నుంచే నిరుపేదల సమస్యల మీద నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజలకు అండగా ఉంటుందని, ఎక్కడ సమస్య ఉన్న అక్కడ స్పందించే తత్వం కమ్యూనిస్టులదని, ఓట్ల కోసం సీట్లకోసం కాకుండా, గెలిచిన ఓడిన ప్రజలను అంటిపెట్టుకొని ఉండే పార్టీ సీపీఐ(ఎం) అని, ప్రజా పోరాటాలే లక్ష్యంగా పనిచేస్తున్న సీపీఐ(ఎం), పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గింపుకై, దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని, విద్యార్థులు, కార్మిక, కర్షక సమస్యలపై పోరాటాలు నిర్వహించే పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని, కార్పొరేటు సంస్థలకువత్తాసు పలి కే విధంగా వ్యవహరిస్తుందని, నిత్యవసర వస్తువుల ధరలుపెరిగి ప్రజలకు భారంగా మారుతున్న అవేమీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపడమే బీజేపీ లక్ష్యంగా పనిచే స్తుందని, ప్రజా ఉద్యమాలతోనే ప్రభుత్వాల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకు లు మడికొండ ప్రశాంత్, సాయితేజ, సి ద్దు, నరేష్ అనీల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) పరకాల కమిటీ ఎన్నిక

పరకాలలో జరిగిన సీపీఐ(ఎం) శాఖ మహాసభలో పరకాల కార్యదర్శిగా బొచ్చు కళ్యాణ్, సభ్యులుగా మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్, సాయితేజ ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు.

ఆదివాసీ పోరుబిడ్డ కొమురం భీమ్

- మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా కొమురంభీమ్ జయంతి జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడు తూ జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కులకోసం పోరాడిన యోధుడు అని తెలిపారు. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడిన పోరుబిడ్డ అని కొనియాడారు బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో ఆదివాసీ బిడ్డ కొమురం భీమ్‌కు సముచిత ఇవ్వడం జరి గిం దన్నారు. మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ నాయకత్వం కొమురం భీమ్ పేరిట జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

న్యూ లయోలా హైస్కూల్‌లో...

తెలంగాణ గోండు బెబ్బులి కొమరం భీం జయంతి న్యూ లయోలా హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ చిత్రపటానికి కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ కర్రే చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లల్ని ఉద్దేశించి కరస్పాండెంట్ క్రాంతికుమార్ మాట్లాడుతూ జల్, జమీన్, జంగల్ అనే ఉద్యమాన్ని ఆనాటి నిజానికి వ్యతిరేకంగా, ఆదివాసీల హక్కుల కోసం పోరాడినటువంటి తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కొమరం భీమ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ అభియాన్ నిరంతర కొనసాగించాలి

- పల్లెల్లో అక్షరాస్యతకు వలంటీర్ల కృషి అభినందనీయం
- వలంటీర్లకు విద్యా వికాస్ ప్రణా ఫౌండేషన్ సత్కారం
- జిల్లా విద్యాశాఖ నాణ్యత ప్రమాణాల అధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

మారుమల ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులైన వారిని అక్షరాస్యులుగా చేసే గ్రామీణ అభియాన్ కార్యక్రమం కొనసాగించాలని, పల్లెల్లో అక్షరాస్యత పెంచేందుకు కృషిచేస్తున్న గ్రామీణ మహిళా స్వయం సహాయకుల (వలంటీర్ టీచర్లు) కృషి అభినందనీయమని జిల్లా విద్యాశాఖ నాణ్యత ప్రమాణాల అధికారి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ఏకల అభియాన్ తెలంగాణ విభాగం విద్యావికాస ప్రణా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళా స్వయం సహాయకులకు(వలంటీర్లు) హంటర్‌రోడ్‌లోని వ్యాసా వేదికగా నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత పెంచటానికి, వైద్య ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుతూ వారికి శిక్షణ ఇస్తున్న మహిళలు, వలంటీర్ల సేవలు గొప్పవన్నారు.గ్రామీణులకు సులభంగా అర్థమయ్యే స్టడీమెటీరియల్ వారికి వి ద్య నందించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి వలంటీర్లకు బోధనా పరికరాలు, ఇతర స్టేషనరీ ఉచితంగా అందించారు. ఓపెన్ డిగ్రీ పూర్తి చేశావారికి పూర్తి సహా సహకార్లు అందిస్తామని తెలిపారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటుహక్కు సద్వినియోగం చేసుకుని అధిక మెజార్టీతో గెలిపించాలని పీఆర్టీయూటీఎస్ అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని పీఆర్టీయూ టీఎస్ ధర్మసాగర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, జాన్ సింగ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీఓట్లలో తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని ధర్మసాగర్ (గర్ల్స్) హైస్కూల్, కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం, నారాయణగిరి,పెద్ద పెండ్యాల, ఎలుకుర్తిలో ఓటునమోదు కార్యక్రమం నిర్వహించడం సంతృప్తికరంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి, పలిత శ్రీహరి, మురళి,రాంధన్,రాజేందర్, రగోత్తం రెడ్డి, బండ రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, మాధవి ఎస్ఓ,కేశవ రెడ్డి, మాధవి, అంజయ్య, సరస్వతి, తులసి, యమునశ్రీ, భానుప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీపీ అంబర్ కిషోర్‌ఝా



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం మడికొండలోని రాజరాజేశ్వరి కళ్యాణ వేదిక లో ఎంజియం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ఆపద సమయాల్లో ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. కాజీపేట్, మడికొండ, ధర్మసాగర్, ఎల్కతుర్తి, వేలేరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులు, పోలీస్‌అధికారులు ఉత్సాహంగా ఈ రక్తదాన కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్దీ డ్రింక్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్, ఇన్స్పెక్టర్లు పుల్యాల కిషన్, పులి రమేష్ తో ఎస్సైలు, యంజియం రక్తనిధి ఇంచార్జ్ ఆశ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
జయశంకర్ భూపాలపల్లి
బుధవారం అక్టోబర్ 23, 2024 www.navatelangana.com

భూ నిర్వాసితులను ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబ్‌పేట గ్రామ సమీప ప్రాంతం నుండి వెళుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేలో తమ విలువైన వ్యవసాయ భూములను పోగొట్టుకున్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు మంగళవారం గ్రామ రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాధిత రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి భూములకు సంబంధించిన వివరాలు, ధరల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్‌తో మాట్లాడుతూ వ్యవసాయానికి అనువైన విలువైన తమ భూములు హైవే రోడ్లో పోవడం తమ జీవనోపాధికి పెద్ద దెబ్బగా తెలిపారు. తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎకరానికి 80 నుంచి 90లక్షల చెల్లించాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మంగీలాల్ నాయక్ అధికారులు ఎమ్మార్వో హేమ, ఆర్ఐ, రైతులు చెక్క నరసయ్య కొసిరెడ్డి రత్నాకర్‌రెడ్డి చంద్రయ్య రాజపోషయ్య తదితరులు పాల్గొన్నారు.



సొంత వైద్యం వికటించి నర్సింగ్ శిక్షణ విద్యార్థి మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సొంత వైద్యం వికటించి నర్సింగ్ శిక్షణ విద్యార్థి మృతి చెందిన సంఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. భూపాల్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలోని దుర్గం తిరుపతి కూతురు దుర్గమ అంజలి వంద పడకల ఆసుపత్రిలో శిక్షణ చేస్తుంది. ఈ క్రమంలో అంజలి కి రెండు రోజుల క్రితం జ్వరం రాగా ఆమె మెడికల్ షాపుకు వెళ్లి జ్వరం టాబ్లెట్స్, గ్లూకోజ్ బాటిల్ తీసుకుని ఇంట్లో స్వయంగా సొంతంగా వైద్యం చేసుకోగా సోమవారం రోజు సాయంత్రం నోటిమాట రాకపోవడంతో తక్షణమే వంద పడకల హాస్పిటల్ తీసుకెళ్లగా అక్కడి నుంచి మెరుగైన చికిత్సకి ఎంజీఎం వరంగల్‌కు తీసుకువెళ్లగా చికిత్స పొందు మరణించినదని తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

గడ్డి మందు తాగి యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

తన తల్లి అనారోగ్యంతో చనిపోయిందని మనోవేదనకు గురైన ఓ యువతి సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కొయ్యూర్ పోలీసుల పూర్తి కథనం ప్రకారం.. ఎడ్లపల్లి గ్రామానికి చెందిన మంథని సౌమ్య (19) అనే యువతి తల్లి ఎనిమిది నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయింది. అప్పటి నుంచి సౌమ్య మానసికంగా ఆలోచిస్తూ మనోవేదనకు గురై సోమవారం గడ్డి మందు తాగడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజిఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలు తండ్రి మంథని దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ తెలిపారు.

బ్రాహ్మణపల్లిలలో కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం మహదేవపూర్ ఎస్సై కె.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వారి ఇళ్లల్లో గల వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో.ఎస్సై కె.పవన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు, పనులకు చోటు ఇవ్వద్దని, నిషేధిత గుడుంబా ఎవరు అమ్మొద్దని, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదమైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సిసి కెమెరాలు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ కానిస్టేబుల్ కిరణ్ ,తిరుపతి, అనంత్, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు పాల్గొన్నారు.



పాఠకులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి

భూపాలపల్లి డిపిఓ నారాయణరావు

నవ తెలంగాణ-మల్హర్‌రావు

పాఠకులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు సూచించారు. మంగళవారం మండలంలోని రుద్రారం, కొయ్యూర్ గ్రామాల్లోని గ్రంథాలయాలను డిపిఓ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం ఎలా వినియోగించుకోవాలనే దానిపై పలు సూచనలు సలహాలు చేశారు. త్వరలో పూర్తిస్థాయిలో వాడకంలోకి తీసుకరానున్నట్లుగా తెలిపారు. అనంతరం కొయ్యూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ప్రభుత్వం చిన్నారులకు అందించే పోషకాహారాలు అందేలా చూడాలని, అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం అధికారి టి..శ్రీలత,డిఎల్పీఓ వీర భద్రయ్య పంచాయతీ కార్యదర్శి ఎం.భాస్కర్‌రెడ్డి, తాడిచెర్ల గ్రంథాలయం పార్ట్ టైం వర్కర్ చల్లా ప్రభాకర్, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీకి చిలుక సునీతారమేష్ రాజీనామా

నవతెలంగాణ మహదేవపూర్

మహదేవపూర్ గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు చిలుక సునీత రమేష్ మంగళవారం ఆ పార్టీకి రాజనామా చేసినట్టు ఒక ప్రకటన తెలిపారు. పదేండ్లుగా మహదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా పని చేస్తూ పార్టీ అప్పజెప్పిన పనులు చేసినట్టు వారు తెలిపారు. తమ వ్యక్తిగత కారణాల వల్ల పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్టు చిలుక సునీత రమేష్ తెలిపారు.



వరికి అగ్గి తెగులు.. దిగుబడిపై ప్రభావం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆరుగాలం శ్రమించి వరి పంటలను సాగు చేసిన రైతులకు ఏటా నష్టాలే మిగుతున్నాయి. అతివృష్టి, అనావృష్టితో రైతులు నష్టపోతూనే ఉన్నారు. చివరికి తెగుళ్ల సోకడంతో దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది. మండలంలో సుమారు 10వేల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు వ్యవసాయాధికారుల లెక్కలు చెబుతున్నాయి. వరి సాగు బాగానే ఉన్నప్పటికీ తెగుళ్లలతో రైతులు సతమతమవుతున్నారు. అగ్గి తెగుళ్ల సోకడంతో వరి ఎండి పోతుందని వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడి చేతికి వస్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. వరి కోసలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయాధికారులు వరి పొలాలు సందర్శించడంలేదని తాడిచెర్ల, కాపురం గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు తెలియజేయాలని కోరుతున్నారు.



రూ.2.50లక్షల ఎల్‌ఓసి అందజేత

నవ తెలంగాణ మల్హర్‌రావు

కాటారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన చీర్ల హేమలత అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకపోయారు. వెంటనే దుద్దిళ్ల స్పందించి వైద్య ఖర్చుల కోసం సిఎంఎఫ్ఆర్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఇందుకు బాధితురాలు కుటుంబం మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్కూల్ గేమ్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-గణపురం

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గణపురం జడ్పీహెచ్ విద్యార్థి ఎంపికైనట్లు హెచ్ఎం సతీష్ కుమార్ మంగళవారము తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా స్థాయి సెలెక్షన్స్‌లో భాగంగా ఈ నెల 20న హన్మకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. వాలీబాల్ విభాగంలో భూపాలపల్లి జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు పాల్గొనగా, గణపురం జడ్పీహెచ్ పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న ఎండీ. షారూఖ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, ఈ నెల 28వ తేదీన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు షారూఖ్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కాగా, షారూఖ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరిత తదితరుల పాల్గొన్నారు.



ఇంటర్ కళాశాలల్లో కలగానే మధ్యాహ్న భోజనం

ఆకలితో అలమటిస్తున్న ఇంటర్ విద్యార్థులు

అడ్మిషన్లు, హాజరు శాతంపై ప్రభావం

మండలంలో 115 మంది విద్యార్థులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు కలగా మారింది. ఏళ్ల గడుస్తున్నా జూనియర్ కళాశాలల్లో పథకం అమలుకు నోచుకోవడం లేదు. ఇంటర్ కాలేజీల్లో పథకాన్ని ప్రవేశపెట్టాలని గత ప్రభుత్వంలోని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కానీ ఆ తరువాత ప్రభుత్వం మారడంతో పథకం అమలు నిలిచిపోయింది. దీంతో దూర ప్రాంతాల నుంచి కాలేజీలకు వచ్చే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. జిల్లాలో ఐదు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా ఇందులో 1130 మంది,మండల కేంద్రమైన తాడిచెర్లలో జూనియర్ కళాశాలలో 115 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు స్వల్పంగా తగ్గినట్లుగా తెలుస్తోంది.గ్రామీణ విద్యార్థులతో పాటు, పట్టణ ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులు సకల సౌకర్యాలు ఉన్న గురుకులాల్లో అడ్మిషన్లు తీసుకునేందుకు మొగ్గు చూపుతుండగా, మరికొందరు చదువులకు దూరమవుతున్నారు.

ఫలితాలపై ప్రభావం...

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించకపోవడంతో దాని ప్రభావం ఫలితాలపై కూడా పడుతోంది. మధ్యాహ్నం భోజనం లేక ఉదయాన్నే కాలేజీలకు వచ్చే విద్యార్థులు సాయంత్రం వరకు పాఠాలు వినలేకపోతున్నారు. కొందరు విద్యార్థులు మధ్యాహ్నమే ఇంటి బాట పడుతుండగా మరి కొందరు దుకాణాల్లో లభించే చిరు తిండ్లతో అనారోగ్యం బారిన పడుతున్నారు. దీంతో వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించలేకపోతున్నారు. ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లో చదువుకునే పేద విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యంపై దష్టి సారించి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని వేడుకుంటున్నారు.



అర్థాకలి చదువులు..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా అడ్మిషన్లు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో కళాశాలలకు చేరుకునే లోపు ఆలస్యం అవుతుందని కొందరు విద్యార్థులు ఉదయం తినకుండా, టిఫిన్ బాక్సు లేకుండా కాలేజీలకు వస్తున్నారు. దీంతో మధ్యాహ్న సమయంలో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. కొందరు మధ్యాహ్నమే ఇంటి దారి పట్టడం.. మరికొంద రు బయట దొరికే జంక్ ఫుడ్ తింటూ ఇబ్బందులు పడుతున్నారు. దీని ప్రభావం ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ప్రవేశాలపై పడుతోంది. గతేడాది ఎమ్మెల్యేలు తమ ప్రత్యేక నిధుల నుంచి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగా ఆ తర్వాత దాని ఊసే లేకుండా పోయింది.

ఫలితాలు మెరుగవుతాయి : ఎం. విజయ దేవి
(తాడిచెర్ల జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్)

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే విద్యార్థుల ప్రవేశాలు, హాజరు శాతం పెరగడంతో పాటు ఫలితాలు సైతం మెరుగవుతాయి. మండలంలో మల్లారం, రావుపల్లి, పెద్దతూండ్ల తదితర గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు వచ్చే వరకు తాడిచెర్లలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ యాజమాన్యం మనవాదక్పదంతో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ కీలకమైన ఈ మూడు నెలల పాటు విద్యార్థుల ఆకలి తీర్చాలని కోరుతున్నాం.

వెంటనే అమలు చేయాలి : అక్కల బాపు యాదవ్(యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు)

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం వెంటనే అమలు చేసి గ్రామీణ విద్యార్థులు చదువులకు దూరం కాకుండా చూడాలి. గత ప్రభు త్వంలోని మంత్రివర్గం సానుకూల నిర్ణయం తీసుకున్నా అమలుకు నోచుకోలేదు. కొత్త ప్రభుత్వం సమస్యపై ప్రత్యేక దష్టి సారించి పేద విద్యార్థులను ఆదుకోవాలి.

ప్రసూతి వైద్యుల నియామకాలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

చిట్యాల, మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళ వారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, టిజి ఎంఎస్ఐడిసి, వైద్యులతో సిబ్బంది ఖాళీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మాణానికి అనువైన స్థలం కేటాయింపు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సౌకర్యాలు కల్పన, ఖాళీ పోస్టులు నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం వైద్య సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, పోస్టులు ఖాళీలపై జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు సంయుక్త నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. సమీక్షలో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్న కలెక్టర్ త్వరితగతిన ప్రక్రియ పూర్తిచేసేలా కషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి అనుకూలమైన భూమి కేటాయించాలని సూచించారు. పలు మండలాల్లో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాలు తగిన సదుపాయాల లేమితో ఉండటాన్ని పరిగణలోకి తీసుకొని, ఆయా కేంద్రాలకు తక్షణమే అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలు కల్పన నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా డ్యూటీ రోస్టర్ నిర్వహణను కట్టుదిట్టంగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో రెగ్యులర్‌గా సమీక్షించే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సౌకర్యాలు కల్పనకు అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిధుల ద్వారా ఉప కేంద్రాలలో అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కషి చేస్తామని తద్వారా జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్ కుమార్, టిజిఎంఎస్ఐడిసి ఏఈ రవికిరణ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎంవీటీసీ కార్యాలయంలో క్యాంటీన్ సేవలు అందించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో జీఎంకు వినతిపత్రం

నవతెలంగాణ-కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో వివిధ గనుల్లో మాదిరిగా క్యాంటీన్ సేవలు అందించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీ ఈ యు -సిఐటి యు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల ద్వారా జీఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఏరియాలో అన్ని గనులు, ఓసీలు, జీఎం ఆఫీస్ వంటి డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కార్మికుల కొరకు ఏర్పాటు చేసిన టీ, అల్పాహార సేవలను ఏరియాలోని అనేక రకాల డెసిగ్నేషన్ల వారికి శిక్షణనిచ్చే ఎంవీటీసీలో కూడా అందించాలని కోరారు. అధికారులు, కార్మికులు, డిపెండెంట్‌లకు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వటంతో పాటు చేంజ్ ఆఫ్ జాబ్ ట్రైనింగ్ కొరకు కూడా డ్యూటీ చేసిన కార్మికులు వస్తూ ఉంటారు. అంతేకాక ఆఫీస్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా క్యాంటీన్ సేవలు అవసరమన్నారు. దూరప్రాంతాల నుంచి వస్తున్న కార్మికులు మధ్యాహ్న భోజనం చేయుటకు రిఫ్రెష్మెంట్‌హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీకొండ ప్రసాద్, సిహెచ్. రాజేందర్, ఎం. రామారావు, సిహెచ్. సమ్మయ్య, ఎండి. జావేద్, సిహెచ్. నరేష్, సంపత్, ఎండి సోహెల్, శ్రీధర్, జీవి కుమార్ పాల్గొన్నారు.



కబ్జా చేసిన ప్రభుత్వ భూమికి బోర్డు ఏర్పాటు

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు ఉంటాయని తాసిల్దార్ హేమ హెచ్చరించారు. సోమవారం చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ శివారులోని 206 సర్వే నంబర్లు కొందరు కబ్జా కోరులు కబ్జా చేసుకుని పంట పండిస్తున్నారని కొద్దిరోజుల క్రితం నవతెలంగాణలో ప్రచురించబడింది. అనంతరం సర్వే చేసి 10ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించి ఉన్నట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ మేరకు తిరుమలపురం గ్రామ రెవెన్యూ శివారులోని 206సర్వే నెంబర్ భూమిలో కబ్జాకు గురైన భూమిని సందర్శించారు. ఆ భూమిని ప్రభుత్వభూమిగా గుర్తించారు. అయితే అక్రమంగా ఆ ప్రభుత్వ భూమిని కొందరు సాగు చేసి అందులో ఆయిల్ ఫామ్, జామ్ ఆయిల్ పెంచుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని హెచ్చరించారు.206 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయాలని ఆర్ఐని ఆదేశించారు. దీంతో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చట్టబడమైన చర్యలు ఉంటాయని అక్రమిత భూమిలో బోర్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నిఘా నేత్రాలు నేరాల నియంత్రణకు దోహదం

భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు

కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాల ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల


సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని భూపాలపల్లి డిఎస్పీ సంపత్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 23సీసీ కెమెరాలను సీఐ మల్లేష్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు ప్రధానపాత్ర పోషిస్తాయని అన్నారు. నేరస్తుల గుర్తింపునకు అమాయకుల నిర్దోషిత్వాన్ని నిరూపించుటకు ,ఆకతాయిల చర్యలు కట్టడికి ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా ఎస్పి కిరణ్ కారే ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా పోలీస్ వారు గ్రామస్తులతో కమ్యూనిటి సీసీటీవీ కెమెరాల కోసం సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఫర్టిలైజర్ షాప్ యజమాని పువ్వాటి హరికృష్ణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రవణ్, ఎస్ఐ-2 షాఖాన్, సిబ్బంది అస్లాం, నవీన్, నాగరాజు, ట్రైనీ ఎస్ఐలు మహేష్, రాజశేఖర్, పోలీసు సిబ్బది పాల్గొన్నారు. కెమెరాల ఏర్పాటులో తమవంతు సహకారం అందించిన ట్రాక్టర్ యూనియన్, వర్తక సంఘం, వేణుగోపాలరావు, నిర్మలదేవి, దేవ సతీష్, శ్రీధర్, కంకనాల శ్రీనివాస్, నవీన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



కొమురం భీమ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-టేకుమట్ల

ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అధ్యక్షతన కొమురం భీం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడు కొమురం భీం అని కొనియాడారు. ఆదివాసీల హుక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అన్నారు. కార్యక్రమంలో నేరెళ్ల రామకష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్‌లో మంగళవారం కొమరం భీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో తమ ప్రాంతం పైన తమకే పూర్తి హక్కులు కావాలని అసఫ్ జాహి పాలకులు విధించే పన్నులను చెల్లించేది లేదని తమకే స్వయం పరిపాలన అధికారం కావాలని తన పోరాట పటిమతో ఆదివాసీల జీవితాలలో వెలుగు నింపాలని కాంక్షించిన ఆదివాసీల ముద్దుబిడ్డ కొమరం భీమ్ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బందం వేముల రమేష్, డాక్టర్ పోరిక రాజు, డాక్టర్ మాధవి, శాఖమూరి రవీందర్ ,డాక్టర్ రజిత, రమేష్, వంగపల్లి పరశురాములు, కే.మున్నయ్య రవీందర్ ,మాధురి, రమ్య, కరీంబీ, రవీందర్, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు

చిట్యాల : మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన కొమురంభీం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏవైఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ హాజరై మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడన్నారు. గిరిజనులలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎంతో కషి చేశారని తెలిపారు. నిజాం నవాబు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించి వీరోచితంగా పోరాడారని, ఆదివాసీల గురించి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప గిరిజన నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గురుకుంట్ల కిరణ్, మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదేలు, నాయకులు మైదానం శ్రీకాంత్, జేరుపోతుల ఓదేలు, నోముల శివశంకర్, అశోక్, సదయ్య, మాసు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెస్మెంట్ పరీక్షల తనిఖీ చేసిన డీఈవో

నవతెలంగాణ-గణపురం

మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో 1నుంచి 10వ తరగతి వరకు జరుగుతున్న అసెస్మెంట్-1పరీక్షలను మంగళవారం డీఈఓ ముద్దమల్ల రాజేందర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై స్కూల్ హెచ్ఎంలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సజావుగా జరిగే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలలో ఏఎంవో లక్ష్మణ్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజ్ గోపాల్, ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీల హామీ అమలలో విఫలం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్

నవతెలంగాణ-టేకుమట్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీ అమలలో తీవ్రంగా విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షడు సట్ల రవిగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరెడ్డి ప్రజా సమస్యలను గాలికొదిలేసి అధికారం ఉంది కదా అని ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలను ఏకం చేసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేన ఐలయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దానందం, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాలల మహాపాదయాత్ర

నవతెలంగాణ-టేకుమట్ల

జాతీయ మాల మానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ ఈ నెల 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నుండి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ జరుపతలపెట్టిన మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాల మానడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ప్రభాకర్ పిలుపు నిచ్చారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కొండ్ర ఓదెలు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెల్ల ప్రభాకర్ మాట్లాడుతూ వర్గీకరణ ఎస్సీలను విడదీయడం అగ్రవర్ణాల కుట్రని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు సరైన కాదని, పురాలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నేరెళ్ల రామకష్ణ అంబేద్కర్ గౌరవ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ గంధం సారయ్య, గంపల రాజీరు, కంపల చిన్న రాజయ్య, బండెల శ్రీను, బండెల శ్రావణ్, వరాల రమేష్, మేకల అశోక్, మేకల తిరుపతి, బండెల రవి, జంగ మధుకర్, నారాయణ, మేకల దేవేందర్, రవీందర్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీకేంద్రం, గ్రంథాలయం తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అంబటిపల్లి మేడిగడ్డ గ్రామంలో ఉన్న గ్రంథాలయాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం డిపిఓ నారాయణరావు జిల్లా గ్రంథాలయం సంస్థ సెక్రటరీ శ్రీలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలోని అన్ని పుస్తకాలు పేపర్లు అందుబాటులో ఉంచాలని, అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టికార భోజనం అందించాలని ఆదేశించారు. వారి వెంట ఎంఎ ఓ ప్రసాద్, గ్రామ కార్యదర్శి టి మహేష్, అంగన్వాడి టీచర్ శ్రీలత గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



అధిక లోడ్‌తో వెళుతున్న 4ఇసుక లారీలు పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

పంకెన క్వారీ నుండి అధిక ఇసుక లోడ్‌తో వెళ్తున్న నాలుగు ఇసుక లారీలను పట్టుకున్నట్టు మహాదేవపూర్ ఎస్సై కే పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం తన సిబ్బందితో కలిసి ఎల్ అండ్ టి రోడ్డు మేడిగడ్డ వద్ద వాహన తనిఖీలను చేపడుతుండగా అప్పుడే ఇసుక లారీలు నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ లోడ్‌తో వస్తున్నట్టు గమనించి తనిఖీ చేసి లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -2024 గోడ పత్రికను మంగళవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము లచే కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జనగామ జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్, ప్రధాన కార్యదర్శి అనంతోజు ఉమాదేవి వివరాలు తెలియజేస్తూ చెకుముకి సైన్స్‌టాలెంట్ టెస్ట్‌ని ఈ సంవత్సరం కూడా పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తామన్నారు. ఈ టెస్ట్ లో పాల్గొనటం వల్ల విద్యార్థులలో సైన్స్‌పట్ల అభిరుచి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్నియాజమాన్యాల పాఠశాలల్లోని 8,9, 10 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నాలుగు దశల్లో జరుగుతుందని, పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21 న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్14,15,16 తేదీల్లో మూడు రోజులపాటు అదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తారన్నారు. మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విజయవంతంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించాలని కోరారు. చెకుముకి ప్రశ్నపత్రాలు కావలిసిన వారు ఆయా మండలాల చెకుముకి కన్వీనర్ లను సంప్రదించాలని పేర్కొన్నారు.

పూర్తి సమాచారం కోసం 9346402030, 9989354662, 9441770993, మొబైల్ నెంబర్‌లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి మాసాన్పల్లి లక్ష్మణ్‌జీ, జిల్లా బాధ్యులు కెయల్ మర్రెడ్డి, పిచెట్టి చంద్రశేఖర్‌రావు, బండోజు శ్రీనివాస్ చారి, సానికె సత్తయ్య, గుడెల్లి కష్ణ, కటకం సుదీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర దివ్యంగుల హక్కుల చట్టం 2016 నియమావళి 2018" ననుసరించి జిల్లా స్థాయిలో దివ్యాంగుల కమిటీని ఏర్పాటు చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీడబ్ల్యుఓ ఫ్లోరెన్స్ మంగళవారం తెలిపారు. జిల్లా స్థాయిలో నమోదైన సంస్థల నుంచి చట్టంలోని షెడ్యూల్ లో నిర్దేశించిన ఐదు రకాల వైకల్య వర్గాల శారీరక వైకల్యం, మేథో వైకల్యం, మానసిక ప్రవర్తన , నరాలకు సంబంధించిన దీర్ఘకాలిక స్థితులు, చెవిటితనం అంధత్వంతో సహా బహుళ వైకల్యాల నుంచి వర్గానికి ఒక్కొక్కరు చొప్పున రెండేళ్ల కాలపరిమితి గాను దరఖాస్తులు స్వీకరించుచున్నామన్నారు. కమిటీలో ఉండే ఐదుగురు సభ్యుల్లో ఒకరు మహిళ అభ్యర్థి, ఒకరు ఎస్సీ/ఎస్టీ అభ్యర్థి చెందిన అభ్యర్థి నుండి రెండేళ్ల కాలపరిమితి గాను దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అభ్యర్థులు పూర్తి వివరాలతో పాటు వారికి సంబంధించిన ప్రశంస పత్రాలను అందజేయాలని తెలిపారు. ఆసక్తి గలవారు వారి ప్రతిప్రాదనలను ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ జనగామ కార్యాలయంలో అందిచాలని ఇతర వివరాలకు కార్యాలయ పని వేళలో సంప్రదించాలని కోరారు.

పాలకుర్తి ఎస్ఐపై బదిలీ వేటు

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 18న పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో గిరిజన యువకుడు లాకావత్ శ్రీను పెట్రోలు పోసుకొనిఆత్మహత్య చేసుకోవడంతో పోలీస్ ఉన్నతాధికారులు పాలకుర్తి ఎస్ఐ మోడం సాయి ప్రసన్న కుమార్‌పై మంగళవారం బదిలీ వేటు వేశారు. ఎస్సై నిర్లక్ష్యం కారణంగానే శ్రీను మృతి చెందాడని గిరిజన, ప్రజా సంఘాలు, పలు రాజకీయ పార్టీలు ఆందోళన చేపట్టి పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ముట్టడించారు. ఈనెల 21 ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్ మేకల తండాను సందర్శించి శ్రీను కుటుంబాన్ని పరామర్శించి, మృతికి కారణమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సై, సీఐలపై చర్యలు తీసుకోవాలని సీపీని ఆదేశి స్తానని ప్రకటించిన 24గంటల్లోపే ఎస్సైపై బదిలీ వేటు పడడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. పాలకుర్తి ఎస్ఐని సీసీఎస్‌కు అ టాచ్ చేస్తూ వరంగల్ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- **కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్**



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణం ధర్మకంచలోని స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. కేవీపీఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్మశాన వాటికను సందర్శించి పరిశీలించారు. అనంతరం బొట్ల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జనగామ పట్టణంలోని 30వ, 13వ, 16వ వార్డు చమన్‌ఏరియా, వివర్స్‌కాలనీలోఎవరు మరణించిన ఈ స్మశాన వాటికలోనే దహన కార్యక్రమాలు చేస్తారన్నారు. ఈ ప్రాంతంలో కనీసం మహిళలు, పురుషులు స్నానం చేయడానికి సరైన స్నానాల గదులు లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ట్యాంకర్లతో నీరు తెప్పించుకొని బ యట స్థానాలు చేసే దుస్థితి ఉందన్నారు. లైట్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఈస్మశానవాటికకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పాము శ్రీకాంత్, చిలుకమారి మణి రత్నం పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడు అరెస్ట్

నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల పోలీసు స్టేషన్ పరిధిలో వివాహితపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ చింతరాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న మండలంలోని గుమ్మడండతండాకు చెందిన గుగులోత్ యాకేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ వివాహితపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు ఈనెల 20న పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా విచారణ జరిపిన సీఐ మహేందర్‌రెడ్డి నిందితుడిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మయిల పట్ల ఎవరు అసభ్య కరంగా ప్రవర్తించిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

శ్రీను ఆత్మహత్యయత్నానికి కారకుడైన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని కొండాపురం శివారు మేకల తండాకు చెందిన లకావత్తు శ్రీను ఈనెల 18న పాలకుర్తి పోలీస్‌స్టేషన్లో పెట్రోలు పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ 19న ఎంజీఎంలోమృతి చెందడంతో శ్రీను ఆత్మహత్యాయత్నానికి కారకుడైన పాలకుర్తి మండలంలోనిఎల్లమ్మగడ్డ తండాకు చెందిన లూనావత్ గణేష్ పరారీలోఉండటంతో గాలింపు చర్యలు చేపట్టి మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

ధాన్యం కోనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని చిన్న రాంచెర్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. రైతులు పండించిన పంటను దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని కోరారు. తరుగు పేరుతో కటింగ్ లేకుండా చూసుకుంటామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని అందుకే వారిని విస్మరించారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారం రెడ్డి నిమ్మ కరుణాకర్‌రెడ్డి, పిన్నింటి కావ్య, ఎడమల రామిరెడ్డి, మెల్లగా సిద్దులు, మంత్రి ఐలయ్య, కళ్లెం రమేష్, బాబుగౌడ్, మండల నాయకులు అల్వాల ఎల్లయ్య, మసూద్, మైపాల్ రెడ్డి, నీల రమేష్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, ఎద్దు హరీష్ పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



దేవాదుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ మీద రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హల్‌లో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన దేవాదుల భూసేకరణ ప్రక్రియ పూర్తి అవ్వాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత వారికి నోటీసులు త్వరగా ఇవ్వాలని రెవెన్యూఅధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, సర్వేయర్లు సమన్వయంతో పరిశీలించి చేసి భూ సేకరణ పనులు త్వరయ్యేలా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరెట్ ఏవో మన్సురి, జనగాం ఆర్డీఓ కొమురయ్య, ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, ఈఈ, డీఈలు, ఏఈలు, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథ్‌పల్లి, బచ్చన్నపేట, జనగాం, లింగాలఘణపూర్, దేవరుప్పుల మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల అభ్యున్నతికి నిరంతర కృషి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

షెడ్యూల్ కులాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు, కమిటీ సభ్యులతో జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, అంబేద్కర్ భవనం, ఎస్సీ, ఎస్టీ వసతిగృహాలు, స్టడీ సర్కిల్ భవనాల ఏర్పాటు తదితర అంశాల మీద సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పరిధిలో ఆర్థిక సహాయం అందించే కేసులు పెండింగ్‌లో లేవన్నారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా కృషి చేస్తున్నామన్నారు. వసతి గృహాల విద్యార్థులందరూ ఒకేచోట విద్యనభ్యసించే విధంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో 25ఎకరాల్లో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంబేద్కర్‌భవనం, స్టడీసర్కిల్ భవనం నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందగానే తగిన భూమిని కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడానికి కొత్తబెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపిస్తామన్నారు.

డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీకలెక్టర్ సుహాసిని,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్, ఏసీపీలు, వీఎంసీ సభ్యులు డాక్టర్ రాజమౌళి, ఉపేందర్, కష్ణ సత్యనారాయణ, లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

గీతాకార్మికుల రక్షణకై కాటమయ్య కిట్లు : ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

కల్లుగీతాకార్మికుల రక్షణకై కాటమయ్య కిట్లు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం కాటమయ్య రక్షకకిట్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ కల్లుగీతా కార్మికులకు రాష్ట్రప్రభుత్వం సాయం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. తాటిచెట్టు పైనుంచి జారిపడి ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షణ కిట్లను అందిస్తున్నామని అన్నారు. గౌడకులస్తులకు పెన్షన్ అందిస్తూ, తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తుకిందపడి చనిపోతే ఆ కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కల్లుగీతా వృత్తిలో ఎక్కువమంది కొనసాగే విధంగా గీతా కార్మికులకు గ్రామాలవారిగా అవగాహన కల్పించి, సేఫ్టీ కిట్స్ అందేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పు చేసిందని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారం చేపట్టే సరికి, రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే రూ.18వేల కోట్ల ఆదాయంలో, రూ. 6వేల కోట్లు గత బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలకే ఖర్చు అవుతుందన్నారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ప్రజాసంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడటం లేదన్నారు. నియోజకవర్గంలో గడిచిన పదేళ్ళలో ఆశించినస్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. గతంలో రాజకీయమంటే తప్పుడు నిర్వచనం వచ్చేవిధంగా గతంలోని పాలకులు వ్యవహరించారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాజకీయమంటేనే అభివృద్ధి, సంక్షేమం, ప్రజాసమస్యల పరిష్కారమనే కొత్త నిర్వచనంతో ముందుకు వెళ న్నామని అన్నారు.



అనంతరం నియోజకవర్గ పరిధిలో 52 మంది లబ్దిదారులకు రూ.15.44 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి రవీందర్, ఆర్డీఓ వెంకన్న, ఎక్సైజ్ శాఖ జిల్లా అడిషనల్ సూపరిండెంట్ ప్రవీణ్, ఏఎంసీ చైర్‌పర్సన్ లావణ్య వైస్‌చైర్మన్ ఐలయ్య మాజీ ప్రజాప్రతి నిధులు పోగుల సారంగపాణి, గట్టు రమేష్, పులి యాకయ్య అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు లక్ష్యాలను చేరుకోవాలి : కలెక్టర్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రతీఅమ్మాయి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. ఈనెల 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దసరా సెలవులు ఉండడంతో మంగళవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లామహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళల సంక్షేమం , బాలికల కోసం ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, పిల్లల కు సమయానికి పౌష్టికహారం, ప్రి ప్రైమరీ విద్య ను అందిస్తున్నమని, అలాగే వైద్య శాఖ ద్వారా జిల్లాలోని మహిళలకు, పిల్లల కు మెరుగైన వైద్యం అందిస్తూ మహిళ లు, పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండేలా వైద్య శాఖ సిబ్బంది కషి చేస్తున్నారన్నారు. జిల్లాలో ఎనిమియా బాధితులు లేకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. మహిళలు ఎదుర్కొనే సమస్య లకు సఖి సెంటర్ ద్వారా న్యాయపరమైన చేయూత, మహిళా పోలీసుల ద్వారా మహిళల రక్షణ మీద స్పెషల్ ఫోకస్ పెడుతున్నామన్నారు. జిల్లాలోని విద్యార్థులలో 70 శాతం మంది బాలికలే ఉన్నారని ఏ పోటీల్లో చూసిన టాప్ 10 లో బాలికలదే పై చేయిగా ఉంటుందన్నారు. మన జిల్లాలో క్రీడా పోటీలు, కల్చరల్ పోటీలు ఇలా ఏ పోటీలు నిర్వహించిన బాలికలే ఎక్కువ మంది ముందుకు రావడం చాలా ఆనందం గా ఉందన్నారు. ఈ పోటీతత్వం ఎప్పటికి ఇలాగే కొనసాగాలని, ఇంటర్, డిగ్రీ తో చదువును ఆపేయకుండా పోటీ పరీక్షల్లో కూడా బాలికలు తమ ప్రతిభ ను చూపెట్టి జీవితంలో మంచి ఉన్నతస్థానంలో సెటిల్ అవ్వాలన్నారు. మీలో ఉన్న ప్రతిభ ను బయటపెట్టి ఎవరి మీద ఆధారపడకుండా జీవితం లో మంచి స్టేజ్ లో స్థిర పడాలన్నారు. అనంతరం బేటీ బచావో బేటీ పడావో పోస్టర్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కేజీవీబీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, పీడీ వసంత, అంగన్వాడీ టీచర్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్‌లో గుర్తింపు

- **రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి**
- **ఏఎంసీ చైర్మన్ శివరాజ్‌యాదవ్‌కు ఘన సన్మానం**

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కష్టపడి పనిచేసే ప్రతీకార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి అన్నారు.మంగళవారం జనగామ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్‌కు స్పోర్ట్స్‌అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ యూత్ కాంగ్రెస్‌లో పని చేసి చేసినవారికి సముచిత స్థానం దక్కుతుందని చెప్పడానికి నిదర్శనం జనగామ మార్కెట్ చైర్మన్. పదవి రావడమేనన్నారు. రానున్న రోజుల్లో కూడా స్థానిక సంస్థలలో మున్సిపాలిటీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపునిచ్చి టికెట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కష్టపడ్డ కార్యకర్తలందరికీ సముచిత స్థానం కల్పించి వారికి గౌరవం ఇస్తారని తెలియజేశారు. రానున్న రోజుల్లో జనగామలో కూడా స్పోర్ట్స్ , విద్యార్థులకు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మర్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ), మార్కెట్ డైరెక్టర్లు బొట్ల నర్సింగరావు, శీలం కొండల్, బన్సీలాల్, నామాల శ్రీను, కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు దాసరి క్రాంతి, జనగామ పట్టణ వార్డు అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్, మచ్చ ప్రవీణ్, గాదేపాక ప్రసాద్ , ఆజాం, కదారుప్రవీణ్, గంగులమల్లారెడ్డి, గిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు చెట్యారి కమలాకర్ , ప్రకాష్‌యాదవ్, అరవింద్, పవన్‌రాజ్, రఘు, కుమార్, నవీన్, జనగామ మండల ముఖ్య నాయకులు కృష్ణ, దూడల సిద్దయ్య గౌడ్, మరిగడి గ్రామ శాఖ అధ్యక్షుడు చిరంజీవి అందుబాటులో ఉన్న జిల్లా యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని బమ్మెరకు చెందిన క్రికెట్ క్రీడాకారులు మానవత్వాన్ని చాటుకున్నారు. బమ్మెరకు చెందిన వంగాల శివ ఇటీవల మృతి చెందడంతో మంగళవారం క్రికెట్ క్రీడాకారులు రూ.12 వేలు నగదు, 50కేజీల బియ్యాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి క్రికెట్ క్రీడాకారులు ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మారం రవికుమార్, రాపాక శ్రీకాంత్, పెంతల అనిల్, జంపాల అనిల్, మేడిద ప్రశాంత్, మాదరాజు భాస్కర్, అశోక్ ,నరేష్ శోభన్, గణేష్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల నుండి సీపీఐ(ఎం)లో యువకుల చేరిక

- **ఎర్రకండువా కప్పి స్వాగతించిన జిల్లా కార్యదర్శి కనకారెడ్డి**



నవతెలంగాణ-జనగామ

ప్రజా సమస్యల పరిష్కార ఉద్యమంలో సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న పోరాటాలను చూసి పలువురు యువకులు ఆ పార్టీలో చేరారు. జనగామ మండలంలోని అడవికేశ్వపూర్ గ్రామానికి చెందిన యువకులను ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఎర్రకండువాకప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో యువకులు గూడూరు కర్ణాకర్, చీర్ర మాధవరెడ్డి, కొడిమల శిద్దారెడ్డి, దండు నవీన్ పోలేపాక లక్ష్మణ్, బాధవత్ గణేష్, సిద్దయ్య , నర్సింహులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత దేశ రాజకీయల్లో యువకులు రాజకీయాలకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బూర్జువ దోపిడీ పాలకుల పార్టీల నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజల ఓట్లతో గెలిచి ఓట్లేసిన ప్రజలను మరిచిపోతున్నారన్నారు. దోపిడీకి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ యువతకు భవిష్యత్ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. దోపిడీ పార్టీలు అయిన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల విధానాల వల్ల దేశంలో చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పక్కదోవ పట్టే విధంగా గుట్కా, మారక ద్రవ్యలు, మద్యపానం, గంజాయి వైపు మళ్లించి దోపిడీ పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలు ప్రశ్నించకుండా చేస్తున్నాయన్నారు. యువత ఈ విషయాలు గమనించి సీపీఐ(ఎం) లో చేరి దేశ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా నాయకులు బొడ నరేందర్, ఉపేందర్, ధర్మ భిక్షం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో మెరిసిన జనగామ సెయింట్ మేరీస్ ఆణిముత్యాలు



నవతెలంగాణ-జనగామ

హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన సెయింట్ మేరీస్‌విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. తెలంగాణ బాక్సింగ్ అసోసి యేషన్ ఆద్వర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో రాష్ట్రస్థాయి వివిధ క్యాటగిరీలలో బాక్సింగ్ పోటీలను హైదారాబాద్ షేక్ పేటలోని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించారు. 67-69 కేజీల బరువు కేటగిరి సబ్ జూనియర్ విభాగంలో, 64-67 కేజీల బరువు కేటగిరి విభాగంలో జనగామ పట్టణం హైదరాబాద్ రోడ్డుకు చెందిన సెయింట్ మేరీస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వి.వివేక్, 10వ తరగతి చదువుతున్న ఎం.సాత్విక్ లు ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచి పతకాలను సాధించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఘనతను రాష్ట్రస్థాయిలో నిలపడం సంతోషకరమన్నారు. ఈ విజయం జనగామ జిల్లాకే తలమానికమన్నారు. భవిష్యత్‌లో జనగామపేరును జాతీయస్థాయిలో నిలపాలని ఆశిస్తూ ఈ విజయం సాధించిన చిన్నారులను దీనికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, గుణవర్ధన్, నరసింహా, హేమలత, రాజశేఖర్, వెంకటేష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఓ రంగరాజు ప్రసాద్, జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి ఎస్సైగా పవన్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి ఎస్సైగా దూలం పవన్ కుమార్‌ను నియమిస్తూ మంగళవారం వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఎస్సైగా పనిచేసిన పవన్‌కుమార్ ఇటీవల వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన ఎస్ఐ సాయిప్రసన్న కుమార్‌ను బదిలీచేసి, ఆయన స్థానంలో ఎస్ఐగా పవన్ కుమార్‌ను నియమించారు.

వరికొయ్యలు దగ్ధం చేయవద్దు : ఏడీఏ

నవతెలంగాణ-లింగాలఘణపురం



వరిపంట కోసిన వెంటనే వరికొయ్యకాలు తగలబెట్ట రాదని ఘన్‌పూర్ స్టేషన్ అగ్రికల్చర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లోని వరి పంటలను పరిశీలించారు. దీనిలో భాగంగా పటేల్‌గూడెంలోని వరి పంటను పరిశీలించి రైతులకు పలుసూచనలు చేశారు. వరి పంట కోసిన తర్వాత కొయ్యలను తగలబెట్టవద్దని ఇలా చేస్తే వాతావరణ కాలుష్యం ఏర్పడడంతో పాటు భూమిలో ఉన్నటువంటి పంటకు మేలుచేసే మిత్ర పురుగులు చనిపోతాయన్నారు. కొయ్యలను తగలబెట్టకుండా భూమిలో కలియ దున్నాలని వివరించారు. వీరితోపాటు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి స్పందన, రైతులు పాల్గొన్నారు.

ప్రమాదాలను నివారణకే చెట్ల తొలగింపు

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రమాదాలను నివారించేందుకే రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగి స్తున్నామని సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని శిరీసన్నగూడెం, వల్మీడీ గ్రామాల మధ్య తరచూ ప్రమాదాలు జరగడం తో డోజర్ సహకారంతో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించారు. రోడ్డును విస్తరణ చేసి ప్రమాదాలను నివారించేందుకే చర్యలు చేపట్టామని తెలిపారు.

ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు ముందుకు వచ్చి రోడ్ల కు ఇరువైపులా చెట్లను తొలగించేందుకు సహకరించాలని సూచించారు.

ఆరోగ్య కార్యక్రమాల లక్ష్య సాధనకు కృషి చేయాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్



నవతెలంగాణ-తొర్రూర్

వైద్యులు సిబ్బంది ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనకు కృషి చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్ అన్నారు. మంగళవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పల్లె దవఖానా, సమీక్షా సమావేశము డాక్టర్. జి.మురళీధర్ డీఎంహెచ్‌వో అధ్యక్షతన జరిగింది. ముందుగా ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోస్టర్‌లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల నియంత్రణలో గత మూడు నెలలుగా పాటు ఇంటింటి సర్వే, ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించగలిగామని అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అందుకోసం అందరూ కలసి కట్టుగా కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్. మురళీధర్ అన్ని కార్యక్రమాలు సమీక్షించారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్క వైద్యుడు సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, నిబద్ధత, సమయపాలన పాటించాలని ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. మాతా, శిశు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 100శాతం గర్భిణీలను 12 వారాలలోపే గుర్తించి నమోదు చేయాలని, అనిమియాను త్వరితగతిన గుర్తించి పూర్తి స్థాయి చికిత్సను అందచేయాలని, 102 వాహనాలను ఉపయోగించుకోవాలని, వైద్యాధికారులు బర్త్ ప్లానింగ్ చేసి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మాత్రమే పంపించాలని, 100 శాతం ఆస్పత్రి ప్రసవాలు చేయాలని, సాధారణ ప్రసవాలను పెంచుతూ సీ-సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని సూచించారు. ఎన్‌సిడి వ్యాధుల స్క్రీనింగ్‌లో భాగంగా డయబెటిస్, హైపర్ టెన్షన్ రోగులకి ప్రతి నెలా ఉచితంగా మందులు అందచేయాలని ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని, పల్లె దవఖానా వైద్యాధికారులు పీహెచ్‌సీ వైద్యాధికారులతో సమన్వయంతో పని చేయాలని, ఓపి తరువాత వైద్యాధికారులు ఉప కేంద్రాలలో పని తీరును పర్యవేక్షించాలన్నారు. ప్రతి రిపోర్టులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈఔషధి పోర్టల్లో మందుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. టెలీ కన్సల్టేషన్, ఈ- సంజవనీ సేవలను మరింత మెరుగ్గా అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె.ప్రసాద్, డీపీఎంవోలు రవీందర్‌రావు వనకర్ సబ్‌యూనిట్ అధికారి రామకృష్ణ, శ్రీరామ్ ఎన్‌హెచ్ ఎంపీడీవో రుక్ముద్దీన్, ప్రాథమికఆరోగ్య కేంద్ర, వైద్యాఅధికారులు డాక్టరు జ్వలిత, డాక్టర్ రవి, చైతన్య, ప్రియాంక, నందనాదేవి, శారద, మీరాజ్, పల్లె దవఖానా వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు



నవతెలంగాణ-కురవి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న మన ఊరు మనబడి పనులను పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూ బాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కురవి కమిటీ ఆధ్వర్యంలో హైస్కూల్‌లోని పెండింగ్ ఉన్న టాయిలెట్స్ భవనం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మధు మాట్లాడుతూ మన ఊరు మనబడి పనులు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థినిలకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతోపాటు జిల్లాలో ఎక్కడ కూడా మన ఊరు మనబడి పనులు కొనసాగడం లేదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ రివ్యూలు జరిపిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న మన ఊరు మన బడి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాకు కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు, ఎస్ఎఫ్ఐ కోరి, మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్, మండల నాయకులు అఖిల్, మహేశ్, వినయ్, ప్రమోద్, పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు..

భారతీ విద్యా మందిర్ పాఠశాలను గుర్తింపును రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలో ఉన్న కొన్ని ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని వాటిని రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ లో డీఈవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ ఆనేపురం ఎక్స్ రోడ్ మీద నిబంధనలకు విరుద్ధంగా భారతీ విద్యా మందిర్ ప్రైవేట్ పాఠశాలఉందని, వాటిలో కనీస వసతులు లేకుండా 850 మందికి విద్యార్థులతో పాఠశాలను నిర్వహిస్తూన్నారని, పాఠశాలలో మౌళిక సదుపాయాలు మరుగుదొడ్లు, సరియైన తరగతి గదులు ఫిట్‌నెస్‌లేని బస్సులను అధిక మంది విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల యొక్క జీవితాలతో చలగాటమాడుతూన్నారని, విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలను నిర్వహించకుండా అధిక ఫీజులను వసూలు చేస్తూ గ్రామాలలో పాఠశాలల ఏజెంట్లను పెట్టుకొని విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటికి పంపి స్కూల్ ఫీజులను వసూళ్ల చేస్తూ మానసిక వేదనకు తల్లిదండ్రులను గురి చేస్తూ చేస్తున్నారని తెలిపారు. విద్యా అర్హత లేనటువంటి ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల యొక్క భవిష్యత్తుతో ఆటలాడుతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేగాక ఇరుకు గదులు కనీసం పదిమంది విద్యార్థులు కూడా కూర్చోలేని తరగతి గదులను నిర్మించి అందులో 40 నుంచి 50 మందిని ఒక్కొక్క తరగతులు కూర్చోబెడుతూ విద్యార్థులను అసౌకర్యానికి గురిచేస్తూ అమ్మాయిలకు సరియైన టాయిలెట్స్ సౌకర్యాలు లేక అరుబయట మూత్ర విసర్జనకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో కనీస మౌళిక సదుపాయాలు లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ పాఠశాలను తక్షణమే గుర్తింపు రద్దు చేయాలని డీఈవోకి వినత పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమాలు ఎఐఎస్ఎఫ్ఐ విద్యార్థులు, సంఘ నాయకులు సాయి, మధు, నందు తదితరులు పాల్గొన్నారు.

మండల మహాసభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:

మండల 9వ మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కారుకొండ హమాలిశాఖ సమావేశం మెస్సు మోహన్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హమాలీ కార్మికులు కరోనా విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలు లెక్క చేయకుండా పని చేయడం జరిగిందని, అలాంటి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయా లని, గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతుంటే నేటికీ కార్మిక సంక్షేమానికి ఉపయోగపడే వెల్ఫే ర్ బోర్డుని ఏర్పాటు చేయడంలో అలసత్వం వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలన్ని డిమాండ్ చేశారు. ఈనెల 26న జరుగు తొమ్మిదవ మండల మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో పురుషోత్తం, బాబూలాల్, శ్రీను, రవి, జేతు, జీవన్, వీరన్న, భావ్ సింగ్, కిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమరం భీం జయంతి వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని కొత్తపేట గ్రామంలో కొమరం భీం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తపేట గ్రామంలోని కొమరం భీం విగ్రహానికి గ్రామ పెద్దలు వట్టం వెంకటేష్, మెస్సు భిక్షం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ ఇర్ప మమత రాజేష్ పాల్గొని మాట్లాడుతూ దేశం గర్వించ దగ్గ పోరాట యోధుడుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్పూర్తి ప్రధాతగా కీర్తించబడుతున్న ఆదివాసీల ఆశాజ్యోతి కొమరం భీం 123వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించనట్లు తెలిపారు. అందరు ఐక్యంగా హక్కులను పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొటేం పుల్లయ్య, మెస్సు సురేష్, వర్సప్రకాష్, చాట్ల పాపారావు, ఇర్ప రామరావు, చాట్ల సంపత్, ధనసరి భద్రయ్య, చింత వినోద, పర్శిక రమా, కుంజా నర్సమ్మ, మెస్సు చుక్కమ్మ, తాటి అమల, వట్టం సాంబశివరావు, ఈసాల రాఘవ, ఎట్టి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-గార్ల:

మండలంలోని పెద్ద కిష్టాపురం, ముత్తి తండా గ్రామాలలో మంగళవారం వేర్వేరుగా నిర్వహించిన సీపీఐ(ఎం) పార్టీ అయా శాఖల మహాసభలను పాక వెంకన్న, బానోత్ మోహన్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభ లో జిల్లా నాయకులు భూక్య హరి మాట్లాడుతూ బూర్జువా పార్టీ లు ఎన్నికలలో సీట్లు మాత్రమే సాధిస్తాయని, సీపీఐ(ఎం) పార్టీ మాత్రం నిరంతరం ప్రజా ఉద్యమాలతో అణగారిన వర్గాల గుండెలలో చోటు సంపాదిస్తాయన్నారు. ముందుగా సీనియర్ నాయకులు గంగావత్ సేన,భూక్య హరిసింగ్ లు అయా శాఖలలో ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. అనంతరం పెద్దకిష్టాపురం శాఖ కార్యదర్శిగా గంగావత్ చిన్నాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోషల్ మీడియా బాధ్యులుగా గంగావత్ జ్యోతిబాస్ ఎన్నికయ్యారు. ముత్తితండా శాఖ నూతన కార్యదర్శిగా భూక్య శ్రీను నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమహాసభలలో సభ్యులు మేఘ్య, నరేష్, ప్రకాష్, భూక్య పెద్ద కిషన్, భూక్య పుల్ సింగ్, భూక్య సక్కి, ధరావత్ బిక్కు, బి.శంకర్, రవి, తారాచంద్ తదితరులు ఉన్నారు.

అంతర్గత రోడ్లు డ్రైనేజీ శానిటేషన్ నిర్వహించాలి



పన్నుల వసూళ్ల లక్ష్యం పూర్తి చేయాలి

పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మరిపెడ, డోర్నకల్ అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మరిపెడ

మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని, డోర్నకల్ మరిపెడ, మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మరిపెడ నుండి మహబూబాబాద్ రోడ్డు, రాజీవ్ విగ్రహం, కార్గిల్ చౌరస్తా మాకుల పెద్దచెరువు, డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని డోర్నకల్ గొల్ల బజార్, టీచర్స్‌కాలనీ, ముత్యాలమ్మ గుడి రోడ్డు, భగత్‌సింగ్ విగ్రహంసెంటర్, బతుకమ్మ పార్కో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ తెలంగాణ ఫైనాన్స్, మౌళిక వసతుల కల్పన ద్వారా అభివృద్ధి పనులు నిర్వహించుటకు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. పన్నుల వసూళ్ల లక్ష్యం పూర్తి చేయాలని, తద్వారా పట్టణాల అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం, తడి చెత్త, పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, డోర్నకల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, మరిపెడ తహశీల్దార్ డి.సైదులు, డీఈలు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం..

సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్





నవతెలంగాణ-మహబూబాబాద్

ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్‌లో మంగళవారం మల్లు స్వరాజ్యం నగర్ మొదటి మహా సభలు రావుల రాజు అధ్యక్షతన జరిగింది. శాఖ మహాసభల విజయ సూచికగా పతాక ఆవిష్కరణ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ ఆవిష్కరించారు. సంతాప తీర్మానాన్ని టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు చీపిరి యాకయ్య ప్రవేశపెట్టారు. మహాసభలకు పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో సంవత్సరానికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ప్రజలకు అనేకమైన వాగ్దానాలను ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, విమాన యానం, పోస్టల్ రైల్వే ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా బడా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పిన ఘనత బిజెపి మోడీ ప్రభుత్వానిదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనేకమైన వాగ్దానాలు చేసిందని, ఉచిత బస్సు, ఉచిత కరెంట్, మహిళలకు రూ.2500, పెన్షన్ల పెంపు, రైతుల రుణమాఫీ, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఒకటి రెండు హామీలు మినహా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజల సమస్యలు ప్రజా ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయని గుర్తు చేశారు. ఈమహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమ్మయ్య, పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు హేమానాయక్‌లు పాల్గొని ప్రసంగించారు. పట్టణ కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్, ఆఫీస్ కార్యదర్శి మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు మంగళవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని నున్న నారాయణ నగర్1,2,3 శాఖల రెండవ మహాసభ పంజాల ఉపేంద్ర, జంగా కళావతి, కుడకంటి అనిత అధ్యక్షవర్గంలో జరిగింది. ముందుగా ప్రారంభ సూచికంగా అరుణా పతాకాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ ఎగుర వేశారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా పేదలకు గృహ నిర్మాణ పథకం, వితంతువులు, వృద్ధులు, వికలాంగుల పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిరుపేదలకు 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వక, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కే గ్యాస్ అమలు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. వెంటనే హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సంతాప తీర్మానాన్ని పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశ పెట్టారు. ఈమహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, డి.హేమానాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు పాల్గొని మాట్లాడారు. ఈమహాసభలో పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి



తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్‌తో కలిసి సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరినామన్నారు. మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సేవలు గత 25 నుంచి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని, ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికుల బ్రతుకులు మారడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులందరిని పర్మనెంట్ చేసి అర్హులైన వారందరికి ప్రమోషన్లు ఇచ్చే విధంగా, మున్సిపల్ కార్మికులు చనిపోతే దహన సంస్కారాల ఖర్చు రూ.30 వేలు నిర్ణయించాలని, చనిపోయిన వ్యక్తి స్థానంలో వాళ్ల భార్యకు గాని, కొడుకులకు గాని, కూతుర్లకు గాని అదే ఉద్యోగం ఇచ్చే ఆదుకునే విధంగా ప్రభుత్వం జీవో జారీ చేయాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60, 63లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేసే విధంగా కమిషనర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25న సీడీఎంఎ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున హైదరాబాద్ ఆఫీస్‌కు తరలిరావాలని బొల్లం అశోక్ కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు సాంబయ్య, యాకన్న, వెంకట్రాం నరసయ్య, సోమన్న, శంకర్, వెంకన్న, రాజశేఖర్, శ్యామ్, భిక్షపతి, నరసమ్మ చంద్రమ్మ, సుగుణమ్మ రాములమ్మ, నాగలక్ష్మి మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బూడిద అరుణ్ గౌడ్ మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రానికి చెందిన రచయిత, అభ్యుదయవాది, వామపక్ష అభిమాని, ప్రభుత్వ ఉద్యోగి ఖమ్మంలో నివాసం ఉంటున్న బూడిద అరుణ్ గౌడ్(60) మృతి పట్ల సీపీఐ(ఎం) మండల కమిటీ నుండి ఆపార్టీ కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. అభ్యుదయ భావాలు, కమ్యూనిస్టు ఉద్యమాలకు అండగా నిలిచిన అరుణ్‌గౌడ్ మృతి మండలానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప, సానుభూతిని తెలిపారు.

ఎరువుల వ్యాపారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

నవతెలంగాణ-గార్ల:

ఎరువుల వ్యాపారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని డీఏవో ఎం.విజయనిర్మల హెచ్చరించారు. మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలలో వ్యవసాయ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిష్టర్‌లు, బిల్లు రశీదులు, ఇన్‌వాయిస్‌లు, లైసెన్స్, ఓ-ఫారంలు పరిశీలించి సరిగ్గా నిర్వహణ చేయకపోతే ఉపేక్షించబోమని హెచ్చరించారు .రైతు లకు ఎరువులు అమ్మేటప్పుడు బిల్లు పై రైతు సంతకం ఉండాలని, అనుమతి ఉన్న ఎరువులనే అమ్మాలని, అనుమతి లేని వాటిని లైసెన్స్ లో ఓ ఫారం పొందు పరచి లేని ఎరువులను అమ్మితే శాఖ పరమైన చర్యలు తీసుకొంటామన్నారు. షాపులో స్టాక్ బోర్డు రైతులకు కనబడే విధంగా అమర్చాలని, గడువు దాటిన ఎరువులు, పురుగు మందులు అమ్మకం జరిపినట్లు ఫిర్యాదు వస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులకు ఆధార్ కార్డు ద్వారా ఈ-పాస్ మెషీన్ నుంచే ఎరువులు అమ్మాలని, తనిఖీకి వచ్చినప్పుడు ఈ-పాస్ మెషిన్‌లో ఉన్న స్టాక్స్, గోడౌన్ స్టాక్స్, రిజిష్టర్‌లో ఉన్న స్టాక్స్‌తో సరిపోవాలని సూచించారు. ఈతనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి కె.రామారావు పాల్గొన్నారు.

ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

స్వతంత్ర్య భారత ముద్దుబిడ్డలు పండిట్ అష్ఫాకుల్లా ఖాన్ 124వ జయంతి ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ 123వ జయంతిని మంగళవారం నేతాజీ సేవా సమితి మానుకోట వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక కృష్ణ కాలనీ కంకర బోర్డ్ వద్ద అష్ఫాకుల్లా ఖాన్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షేక్ యూసుఫ్ మేస్త్రీ, బేతోలు విచ్చేసి అష్ఫాకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా నేతాజీ సేవాసమితి ఉపాధ్యక్షులు లక్ష్మణ్ విచ్చేసి మానుకోట బస్టాండ్ ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహం దగ్గర చిత్రపటాన్ని ఏర్పాటు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి గంగాధర్, కోశాఅధికారి మైస రోహిత్, కన్వీనర్ బోనగిరి లక్ష్మీనారాయణ, కో-కన్వీనర్ ఒబ్బిలి శెట్టి రామకృష్ణ, సామ శ్రీనివాస్, శోభన్ బాబు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసానికి ప్రతీక కొమురం భీం

నవతెలంగాణ-మరిపెడ

ఆత్మ విశ్వాసానికి ప్రతీక, ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్య దైవం, నిరంకుశత్వానికి, దమన నీతికి ఎదురునిలిచిన తెలంగాణ తొలి తరం సమరయోధుడు కొమరమ్ భీమ్ అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రధానోపాధ్యాయులు ఇర్ప అనంతరావు కొనియాడారు. కొమరమ్ భీమ్ జయంతి సందర్భంగా మంగళవారం పాఠశాలలో చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్ర మంలో స్టాఫ్ సెక్రెటరీ బయగాని రాంమోహన్ ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు జనార్ధనాచారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, ప్రసాదరావు, బేగం, సురేష్, బాబురావు, అనిత, సుధా, పద్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జోరుగా అక్రమ ఇసుక రవాణ..!

పట్టపగలే ఇసుక, మట్టి, మొరం రవాణ..

చర్యలు తీసుకునే వారేరి..?



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రమైన తొర్రూరు పట్టణంలో రోజురోజుకు అక్రమ ఇసుక, మట్టి, మొరం రవాణా విచ్చలవిడిగా సాగుతోంది. సహజ సంపాదన కాపాడాల్సిన అధికారులు మొహం చాటేస్తున్నారు. ఉదయం రాత్రి అనే తేడా లేకుండా ట్రాక్టర్లతో అక్రమ దందా కొనసాగిస్తున్నారు. ఈట్రాక్టర్లకు అనుమతులు లేవు. ట్రాక్టర్లకు నెంబర్లు ఉండవు. వీటిని పట్టుకునే వారే లేరు. వినియోగదారుల అవసరాన్ని బట్టి ఒక్కొక్క ట్రాక్టర్ ఇసుక రూ.7000 పైనే అమ్ముతున్నట్లు సమాచారం. విచ్చలవిడిగా బహిరంగంగా జరుగుతున్న ఈతతంగం ఇదే తరహాలో కొనసాగినట్లయితే రాబోయే తరాలకు ముప్పు వాటిల్లుతుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఇసుక రవాణను కట్టడి చేసి ప్రజలకు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సహజ వనరులను కాపాడవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు తగిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కలెక్టర్‌ను కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలి

పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీఆర్‌టీయూ టీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ టిఎస్ తొర్రూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం, నాయకులు శంకర్‌నాయక్, రవీందర్, రంజాన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి మొక్కజొన్న పంటల పరిశీలన



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని సింగారం గ్రామంలో సాగు చేస్తున్న మిర్చి తోటలను, మొక్కజొన్న పంటను మంగళవారం కేవీకే మల్యాల శాస్త్ర వేత్తలు పరిశీలించారు. మండలంలోని సింగారం గ్రామంలో గంగావతి రాంబాబు మిర్చి తోటను, గంగావతి బీముడు మొక్కజొన్న పంటను కెవికే మల్యాల శాస్త్రవేత్తలు మాలతి, కె.క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీలు క్షేత్ర పర్యటన చేసి పరిశీలించారు. మిర్చి తోటలో వచ్చే నల్లి, కింది ముడతపై ముడత మసిపేను సంరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బానోత్ శ్రీను, గంగావత్ గోపాల్, గంగావతి భీముడు, వ్యవసాయ విస్తరణ అధికారి జి.నాగరాజు పాల్గొన్నారు.

డీఏ పీఆర్‌సీ బకాయిలను చెల్లించాలి



నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యా యులకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీ బకాయిలను ప్రభుత్వం వెం టనే చెల్లించాలని టీపీయూఎస్ మండల అధ్యక్షుడు సురేష్ అన్నారు. మంగళవారం బొమ్మకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం సమయంలో నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి కలిసి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పీఆర్‌సీ బకాయిలను చెల్లించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈనెల 26, 27 తేదీల్లో బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 26, 27 తేదీలలో తొర్రూరు సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో డబుల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ నిర్వహించబడతాయని సీఐ కె.జగదీష్ మంగళవారం తెలి పారు. ఈటోర్నమెంట్స్‌ను రెండు గ్రూపులుగా ఏర్పా టు చేస్తున్నామని మొదటి గ్రూపులో 40 సంవ త్సరాల లోపు వయసు ఉన్నవారు, రెండవ గ్రూపులో 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఈటోర్నమెంట్స్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సాయంత్రం నాలుగు గంటల నుండి నిర్వహించబడతాయని, గెలుపొ ందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, క్యాష్, మెమోంటో బహు మతులు అందజేయబడతాయని పూర్తి వివరాలకు శివ 9493258369, రవి 9603488575 నెంబర్లలో సంప్రదించాలని, క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 25 లోగా తమ పేరును రిజిష్టర్ చేసుకోవాలని సీఐ జగదీష్ తెలిపారు.

ఈనెల 24న జాబ్ మేళా..

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ నందు ఉద్యోగాల ఎంపికకై అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు ఈనెల 24న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత తెలిపారు. అభ్యర్థులు ఇంటర్/ఐ.టి.ఐ. తో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆ పైన విద్యార్హత కలిగి పురుష అభ్యర్థులైతే 18-28 మధ్య, స్త్రీ అభ్యర్థులైతే 18-35 మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. ఎంపిక కాబడిన ఉద్యోగులకు ఉచిత వసతి కల్పించబడునని, అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 24న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటలల వరకు జిల్లా కేంద్రంలోని కురవి రోడ్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్), రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సంస్థ హెచ్ఆర్. ప్రశాంత్ ఫోన్ నెం. 8523098024 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు.



జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బానోత్ రవిచందర్ నియమితులయ్యారు. నూతనంగా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన బానోతు రవి చందర్ ప్రమాణ స్వీకారానికి మంగళవారం తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో మండల నాయకులు హాజరై రవిచందర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్‌ముదిరాజ్ , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్‌గౌడ్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్, గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ముజఫర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బత్తిని రాజు, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ యాషాడపు మల్లయ్య, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు మహిళ రైతు అస్వస్థత

ములుగు ఏరియా హాస్పిటల్‌కు తరలింపు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బంధాల గ్రామపంచాయతీలో నాని లక్ష్మి (38) పిడుగు పాటుతో తీవ్ర గాయాల పాలై అస్వస్థకు గురయ్యారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల గ్రామ పంచాయతీలో నాలి లక్ష్మి అనే ఆదివాసి మహిళా రైతు రోజు మాదిరిగానే సోమవారం రాత్రి జొన్న చేను కాపులాగా నిద్రకు వెళ్లారు. సోమవారం అర్ధరాత్రి వర్షం ఉరుములు మెరుపులతో కురిసింది. చేనులోని మంచె పక్కనే గల ఇప్పచెట్టుపై పిడుగు పడింది. ఆ పిడుగు ప్రభావంతో ఆ ఆదివాసి మహిళ తీవ్ర గాయాలయి అస్వస్థకు గురైంది. ఆమెను ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ములుగు ఏరియా హాస్పిటల్‌లో ఆమె వైద్యం పొందుతున్నారు. గాయాలపాలైన మహిళను ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసి, గిరిజన తుడుందెబ్బ, సంఘాలు కోరుతున్నాయి.

నాలి లక్ష్మికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మండలంలోని బంధాల గ్రామానికి చెందిన నాలి లక్ష్మి సోమవారం అర్ధరాత్రి పిడుగుపాటుకు గురై తీవ్ర గాయాలతో ములుగు ఏరియా హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్న విషయాన్ని తెలుసుకున్నకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ పరామర్శించి, డాక్టర్లను వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి



తెలుసుకొన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజాఫర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు, డీఏలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయల పెండింగ్ బకాయిలు డి ఏ లను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సోమవారం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు భోజన విరామ సమయంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు చెల్లించాల్సిన ఐదు డిఏలు, పెండింగ్ బకాయాలను వెంటనే చెల్లించాలని, పిఆర్సీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు అన్నింటిని వెంటనే పరిష్కరించాలని టిపి యు ఎస్ జిల్లా బాధ్యులు బుర్ర సదయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కానుగుల రఘుపతి గోపగాని భాస్కర్ అధ్యక్షులు శ్రీరాం రఘుపతి మారబోయిన మహేందర్ ఎద్దుల మనోహర్ తోట సతీష్ సుధాకర్ మండలంలోని పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.

ఆల్ ఇండియా కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఆదాం

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన కోనంకి ఆదాంను బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ కార్మికులందరూ లేబర్ కార్డులు, బీమా చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆదాం మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

జీవో నెంబర్ 317పై నిర్ణయం తీసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న జీవో నెం 317పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మహదేవపూర్ మండల శాఖ బాధ్యులు ఎల్కటి శరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు,పి.ఆర్.సి, ఆర్థిక పరమైన అంశాల గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని ఉద్యోగ,ఉపాధ్యాయ లోకమంతా ఎదురు చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంజుం సిద్ధికి,జిల్లా సహధ్యక్షులు కుమారస్వామి, రాజ్‌కుమార్, సునీత, లక్ష్మణ్, మల్లేశం, మహేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


గుత్తి కోయగూడం సందర్శించిన ఎస్సై

నవతెలంగాణ మహదేవపూర్

కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మంగళవారం పలిమెల గుత్తికోయగూడెంను పలిమెల ఎస్సై థామస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడానికి కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని, వారి సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట సివిల్, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఓపీకి వచ్చే రోగులు ఆధార్ కార్డు నెంబరు తప్పకుండా తీసుకురావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.మోహన్ దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రిలోని ల్యాబ్ టెస్టుల కోసం, రక్త ,మూత్ర పరీక్షలకు వచ్చే రోగులు అందరూ ఆధార్ కార్డు నెంబర్, ఏదైనా స్మార్ట్ ఫోన్ తో రావాలని, దీని ద్వారా రిపోర్ట్ పంపడానికి వీలుంటుందని, ఫోన్ నెంబరు లేకుంటే రిపోర్టు పంపడం కుదరదని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-టేకుమట్ల



గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ పది రోజుల క్రితం టేకుమట్ల చలివాగులో ప్రమాదవశాత్తు చనిపోయిన సొల్లేటి రాములు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వేలంపల్లి మాజీ ఎంపీటీసీ, ఎంపిటిసిల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సంగి రవి,మాజీ సర్పంచ్ అన్నారు. మంగళవారం మండలంలోని వెలంపల్లి గ్రామంలోని సొల్లేటి రాములు కుటుంబాన్ని వారు పరామర్శించి ఆర్థికసాయం అందజేవారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి సుధాకర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, వాసాల రవీందర్,దార రాజేశం, శంకరయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

గిరిజనులను చైతన్యపరచడమే లక్ష్యం

- మానవత్వం చూపుతున్న కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ
- గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు
- తాగునీటి ఎద్దడికి 26 బోర్ల ఏర్పాటు
- వరదల సమయాల్లో 800 కుటుంబాలకు ఆసరా
- మాదాక ద్రవ్యాల వల్ల ఏర్పడే నష్టాలపై యువతలో అవగాహన

నవతెలంగాణ-వెంకటాపురం

మాటలు చెప్పే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అంటారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా గిరిజనులకు సేవ చేయడమే లక్ష్యంగా, వారి జీవన విధానంపై చైతన్యపరిచేందుకు ఏజెన్సీ మండలాలైన వెంకటాపురం, వాజేడు మండలాల్లో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ పని చేస్తుంది. ఆధునిక సమాజానికి దూరంగా, ఆర్థికంగా అత్యంత వెనుకబడ్డ అటవీ ప్రాంతాల్లో వివసించే ఆదివాసీలకు అండగా నిలుస్తుంది. ముఖ్యంగా వారి జీవనోపాధికి పెంపొందించే మార్గాలు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తూ వారిలో చైతన్యాన్ని నింపుతున్నారు. గిరిజనులకు ఆర్థికంగా ఉపయోగపడే మార్గాలు, ఆదాయ మార్గాలు, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, వారి పండుగలు, సంప్రదాయాలు, నాయకత్వ లక్షణాలపై గ్రామాల్లో కమిటీలు వేసి అవగాహన పెంపొందిస్తున్నారు. వరదలు, కరోనా, వంటి సమయాల్లో గిరిజనులకు అవసరమైన నిత్యవసర సరుకులను అందించడం. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో, పాఠశాలల్లో బోరు బావులు తవ్వించడం, నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం వంటి పనులు చేస్తూ, మాదక ద్రవ్యాల వల్ల యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా వారికి



అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారిలో చైతన్యాన్ని నింపుతుంది కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ.

గిరిజనుల్లో చైతన్యాన్ని నింపడమే వారి లక్ష్యం..

వెంకటాపురం, వాజేడు మండలాల్లో మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో 2002లో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ నెలకొల్పారు. దశాబ్దాల కాలానికిపైగా గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థ తరపున పలు సేవా కార్యక్రమాలు



చేపట్టారు. గిరిజనులను చైతన్య పరచడం కోసం రెండు మండలాల్లో 170స్వయం సహాయక గ్రూపులు, యువతను సన్మార్గంలో నడిపించేందుకు 76యూత్ కమిటీలు, 86గ్రూప్ కమిటీల ద్వారా గిరిజన యువకుల్లో నాయకత్వ లక్షణాలు పెంచేందుకు అవగాహన గ్రూపులు, గిరిజనుల పండుగలు, వారి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు 42గ్రూపులు, 52గ్రూపుల ద్వారా ఆధునిక వ్యవసాయంపై, సీజనల్ పంటలపై అవగాహన కల్పిస్తూ రైతులను ఉత్తేజపరుస్తూ ఉన్నారు. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్‌గా లూర్థు రాజు ఆధ్వర్యంలో వాజేడు, వెంకటాపురం కోఆర్డి నేటర్లుగా కామేష్, హనుమంతుల సారధ్యంలో 13మంది కమిటీ సభ్యుల ద్వారా నిత్యం గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు.



దాహార్తిని తీర్చేందుకు 26 బోరు బావులు..

కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రెండు మండలాల్లో దశాబ్దాలకాలంగా గిరిజనులకు తమవంతు సేవలు అందిస్తూ ఉంది. 26 బోరుబావులను తవ్వించి గిరిజనుల దాహార్తిని తీర్చుతున్నారు.. ఈ ఏడాది గోదావరి వరదల సమయంలో 800 కుటుంబాలకు ఈ సంస్థ సహకారాన్ని అందించింది. గిరిజనులకు సేవలు చేయడంతో పాటు మారుమూల గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గిరిజన గ్రామాల్లోని యువకులకు క్రీడలపై, ఉద్యోగం, ఉపాధి, అవకాశాలపై అవగాహన కల్పించారు. వరదల సమయంలో, అగ్ని ప్రమాదాల్లో నష్టపోయిన కుటుంబాలను ఆదుకున్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై, వారు చెడుమార్గంలో వెళ్లకుండా ఉండేందుకు మండల కేంద్రంలో 300మంది ర్యాలీ నిర్వహించి యువతకు అవగాహన కల్పించారు.

పేదలకు సేవ చేయడం ఆనందంగా ఉంది : సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు



దశాబ్దాల కాలంగా కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గిరిజనులకు పలు సహాయ సహకారాలు అంది స్తున్నామని. వారికి సేవ చేయడం ఆనందంగా ఉం ఉంది. రాబో యే రోజుల్లో ప్రజలకు తమ సంస్థ ద్వారా మరిన్ని సహాయ సహకారాలు అందిస్తాం.

డిజిటల్ సర్వే పేరుతో ఏఈఓలను వేధిస్తున్న వ్యవసాయ శాఖ

-క్రాప్ సర్వే చేయకపోతే ఉద్యోగాలు ఉండవని హెచ్చరిక

- ఏఈఓల సస్పెన్షన్ ఖండించిన జేఏసీ

నవతెలంగాణ -కోల్ బెల్ట్

డిజిటల్ సర్వే పేరుతో తెలంగాణ వ్యవసాయ శాఖ ఏఈఓలను వేధిస్తున్నదని, క్రాప్ సర్వే చేయకపోతే ఉద్యోగాలు ఉండవని హెచ్చరిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్‌ల జేఏసీ వాపోయింది. మంగళవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జేఏసీ చైర్మన్ పోలు ప్రవీణ్ కుమార్ నేతత్వంలో



సమావేశమయ్యారు. యూనియన్లు పెట్టినా, ప్రభుత్వం చెప్పినా, పని కాదన్నా వేటు తప్పదంటూ వ్యవసాయ శాఖ బెదిరింపులకు పాల్పడుతున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వ్యవసాయ శాఖ నిర్దాక్షిణ్యంగా 160 మంది వ్యవసాయ విస్తరణ అధికారులకు ఎటువంటి సరియైన కారణం లేకుండా, ముందస్తు హెచ్చరిక లేకుండా సస్పెన్షన్ ఆర్డర్స్ జారీ చేసిందని అన్నారు. ఇందులో మన జిల్లాలో నలుగురికి ఈ సస్పెన్షన్ ఆర్డర్స్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఏ ఈ ఓల సస్పెన్షన్‌ను ఖండిస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. సస్పెన్షన్లకు వ్యతిరేకంగా రాష్ట్ర మొత్తం 2600ల మంది మూకుమ్మడిగా విధుల బహిష్కరణకు సిద్ధమయ్యారు. వెంటనే ప్రభుత్వము, వ్యవసాయ శాఖ ఆలోచించి ఏఈఓలపై పని భారాన్ని తగ్గించి, సస్పెండ్ చేసిన వారిని బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉదతం చేస్తామని హెచ్చరించారు.

పిఆర్సి డీఏ బిల్లులను విడుదల చేయాలి

తపస్ జిల్లా అధ్యక్షుడు ములకాల తిరుపతి

పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉపాధ్యాయ, ఉద్యోగులకు పీఆర్సీ ని,పెండింగ్ డిఏ పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు ములకల తిరుపతి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలంలోని జంగేడు ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాలల్లో



ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలలతో ప్రభుత్వానికి నిరసన తెలియజేసి ఉద్యమ కార్యాచరణ ప్రకటించి ధర్మగ్రహ దీక్ష గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శి ములుకల్ల తిరుపతి, పత్తి వెంకట రామిరెడ్డిలు మాట్లాడుతూ.. అధికారంలోకి చేపట్టిన తక్షణమే పీఆర్సీ, పెండింగ్ డిఎలను ప్రకటించుతామని, పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ 28న అన్ని మండలాల్లో తహశీల్దార్‌లకు వినతిపత్రం అందజేసి, నవంబర్ 5న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నవంబర్ 23న హైదరాబాద్ ఇందిరపార్కు వద్ద రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తపస్ ,జిల్లానాయకులు బాపురెడ్డి,భాస్కర్, అరవింద, శ్రీనివాస్, రమేష్, రఘుపతి, రమణరెడ్డి,జయ్ కుమార్, నవీన్, దిలీప్ శ్రీధర్, స్వరూప, స్వామి, మనోహర్, మమత,సాగర్,గిరిధర్,కరుణాకర్, లక్ష్మయ్య,మధు,రాధిక తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో అవినీతి

సంవత్సరాల తరబడి జరగని స్ట్రక్చర్ మీటింగ్‌లు

-పరిష్కారానికి నోచుకోని కార్మిక సమస్యలు

-ఈ నెల 24న దీపావళి బోనస్

-ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణిలో స్ట్రక్చర్ సమావేశాలు జరగక సంవత్సరాలు తరడుతున్నాయని, 4 సంవత్సరాలుగా స్ట్రక్చర్ సమావేశాలు లేక అనేక కార్మిక సమస్యలు తిష్ట వేసుకుని కూర్చున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా



కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవన్లో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడారు. సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరి పోయిందని , గత ప్రభుత్వ హయాం నుండే సింగరేణిలో రాజకీయ జోక్యం వల్లనే అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల వయసు 35 నుండి 40ఏండ్ల వరకు పెంచడం జరిగిందని, ఇప్పటి వరకు ఎలాంటి సర్క్యులర్ ఇవ్వలేదని పేర్కొన్నారు. 35ఏండ్ల వయసు కలిగిన పెండింగ్ దరఖాస్తులు 400 ఉన్నాయని, మారుపేరుకు సంబంధించిన సమస్యల విషయంలో స్ట్రక్చర్ మీటింగ్‌లలో చర్చించడం జరుగుతుందని అన్నారు. క్యాడర్ స్కీం పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నామని, మైనింగ్ స్టాఫ్ కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు . యాజమాన్య వైఫల్యం, మితిమీరిన రాజకీయ జోక్యం వల్లనే సింగరేణి మనుగడ ప్రమాదకరంగా , ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కార్మికుల సొంతింటి కలనెరవేర్చడం కోసం, కొత్త మైన్స్ రావడం కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఈనెల 24న సింగరేణిలో దీపావళి బోనస్ కార్మికుల ఖాతాల్లో వేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో అవినీతిని నిర్మూలించి నూతన బావులను ఏర్పాటు చేసే విధంగా ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, ఆసిఫ్ పాషా పాల్గొన్నారు.



ఏకాగ్రతతో నైపుణ్యాన్ని సాధించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థులు ఏకాగ్రతతో వృత్తి విద్యలో నైపుణ్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆధునిక శిక్షణా కేంద్రం వర్క్ షాపు నిర్మాణ పనులను డిసెంబర్ మాసం చివరి నాటికి పూర్తి అయ్యే విధంగా పనులను వేగవంతం చేయాలని, పనులకు ప్రత్యామ్నయంగా పరికరాలు ఏర్పాటును పరిశీలించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఎంఎస్ ఆఫీస్, ఫిట్టర్ ట్రేడ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో. శిక్షణా కేంద్రంలోని సౌకర్యాలు, శిక్షణా విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివద్ధికి ఎలా దోహదపడుతున్నాయని, విద్యార్థులు శిక్షణలో పూర్తిస్థాయిలో మెలకువలు సాదించాలని, విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాల పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులకు శిక్షణా కేంద్రంలో అందుతున్న సదుపాయాలను, నైపుణ్యాలను అడిగి తెలుసుకుని, విద్యార్థుల స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. శిక్షణా కార్యక్రమాలు, సాంకేతికతను మెరుగుపరచడంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఐటీఐ వెనుకభాగంలో నిర్మిస్తున్న వసతి భవనాన్ని పరిశీలించి త్వరగా పూర్త చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జాంలా నాయక్, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాస రావు, శిక్షణా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఖర్చుల కోసం రూ.10వేలు ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం స్తంభంపల్లి (పిపి) గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు సుడిది రంజిత్, సుడిది ప్రవీణ్, బర్రెలు కాస్తూ కుటుంబానికి పోషించుకుంటున్నారు. ఇటీవల అవసరం నిమిత్తం బైక్‌పై వేరే ఊరు వెళ్తుండగా అకస్మాత్తుగా వారిద్దరికీ బైక్ యాక్సిడెంట్ కావడంతో తలకు, కాళ్ల చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి వారికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ యూత్ ఇన్చార్జి చింతకింది రాజ కుటుంబ సభ్యులు ఉన్నారు.



మంత్రి శ్రీధరాబాబు చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ మల్హర్‌రావు/కాటారం

మంథని నియోజకవర్గంలోని పలు మండలాలకు నూతన రహదారుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ సోమవారం కాటారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు మంత్రి శ్రీధర్‌బాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. గ్రామ గ్రామాన ఎలాంటి అతంరాయం లేని రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ముందుకువెళ్తున్న మంత్రికి మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జాడి మహే శ్వరీ, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, అయిత శకుంతల, చిటూరి మహేశ్, గద్దె సమ్మిరెడ్డి, కుంభం రమేశ్ రెడ్డి, చీమల రాజు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని రుద్రారం మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.తిరుపతి, ఉపాధ్యక్షుడుగా టి.కుమార స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. మంగళ వారం మున్నూరుకాపులు సమావేశమై నూతన కమిటీని నియామకం చేశారు. తమ ఎన్నికకు సహకరించిన మున్నూరు కాపు సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరుకాపు సంఘం బలోపేతానికి తమవంతుగా కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబాలకు కొమ్మూరి పరామర్శ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రెండు రోజుల క్రితం మరణించిన కాంగ్రెస్ నాయకులు తోట ప్రకాశం కుటుంబాన్ని మంగళవారం డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఇటీవల బైక్ యాక్సిడెంట్ గురైన కాంగ్రెస్ నాయకులు ఉడుగుల నర్సింగరావును పరామర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బానుక శివరాజ్‌యాదవ్, డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి. 16వవార్డ్ కౌన్సిలర్ గాదేపాక రామచందర్. 30వ వార్డు కౌన్సిలర్ బోట్ల పెద్ద శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి. వంగాల మల్లారెడ్డి , చెంచారపు కరుణాకర్ రెడ్డి , వార్డు అధ్యక్షులు మిద్దేపాక స్టాలిన్,7వ వార్డు అధ్యక్షులు ఆరేళ్ల విజయ్‌కుమార్. 8వ వార్డు అధ్యక్షులు కడార్ ప్రవీణ్ కుమార్ , 14వ అధ్యక్షులు మొహమ్మద్ ఆజాం, 16వ వార్డు అధ్యక్షులు గాదేపాక ప్రసాద్, వంగపల్లి శ్యామ్, తిప్పారపు అనిల్, గండి దేవయ్య. కళ్యాణం గోపాల్ , కళ్యాణం సంజన , గొర్రె ఉమేష్ , దుస్సా నరేష్ , గడ్డం రాజు , నాగిళ్ల శ్రీను , సోమవరపు శ్రావణ్ , నాగిళ్ల చిరు శ్రీధర్, గొంగళ్ల సాయి చరణ్ , బోల్లపల్లి సాయి , బొంకూరి రాకేష్ , నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో నర్సింహారెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి వర్ధంతి బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి చిత్రపటానికి వినయ్ భాస్కర్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం వినయభాస్కర్ మాట్లాడుతు నాయిని నర్సింహారెడ్డి కార్మిక పక్షపాతి తెలం గాణ ఉద్యమంలో వారు ఎంతో కీలక భూమిక పోషించారన్నారు. కార్మిక శాఖ మంత్రి గా హోంశాఖ మంత్రిగా వారు తెలంగాణకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డి నేటర్లు జనార్దన్‌గౌడ్, పులి రజినీకాంత్, నాయకులు నయీముద్దీన్, సుంచు కృష్ణ, జానకి రాములు, యాకుబ్, కోటేశ్వర్‌రావు, విజయ్, రఘు, రామ్మూర్తి, శ్రీధర్‌రావు, గౌస్, ప్రశాంత్,శ్రీకాంత్, రాకేష్, స్నేహిత్, శ్రీనివాస్, దేవమ్మ, రాజే ష్, మహమూద్, రజినీ కుమార్, వెంకన్న, కనకరాజు, చిన్న, మహేష్, వీరు, ఖలీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్యనాయక్ తండాలో తైబజార్ ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని సూర్యనాయక్ తండ గ్రామానికి చెందిన గ్రామ యూత్ అధ్యక్షుడు గుగులోతు (తీన్మార్) జై కృషితో ఎట్టకేలకు మంగళవారం తైబజార్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్య నాయక్ తండ, గంగిరేనిగూడెం, నిజాంపల్లి గ్రామ మాజీ సర్పంచులు భూక్య రమేష్, శానం మంజుల పరమేశ్వర్, బాపురెడ్డి, మాజీ ఎంపీటీసీ రెడ్డి నాయక్ పాల్గొని ప్రారంభించారు. గ్రామప్రజలు నిత్యవసర సరుకులు, కూరగాయలు కొనడాని కి చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొన డంతో, యూత్ సభ్యుల సహకారంతో యూత్ అధ్యక్షుడు జై క్రీడా ప్రాంగణ మైదానంలో అంగడిబజార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో గ్రామస్తులు, చు ట్టుపక్కల గ్రామ ప్రజలు కూడా తై బజారుకు వచ్చి కూరగాయలు కొనుగో లు చేశారు. గ్రామస్తుల సౌకర్యార్థం వచ్చే వారం నుండి బుధవారం సాయం త్రం 4గంటల నుండి 7 గంటల వరకు తై బజార్ నిర్వహణ జరుగుతుందని, వర్తకులు, గ్రామస్తులు సహకరించాలని జై తెలిపారు.

తై బజార్ ఏర్పాటుకు సహకరించిన యూత్ అధ్యక్షుడు జై ని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

ఆసుపత్రుల్లో డీఎంహెచ్ఓ తనిఖీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జిల్లాలోని హాస్పిటల్‌లో, డయాగ్నస్టిక్స్ సెంటర్స్ తెలంగాణ క్లినికల్ ఎస్టా బ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పకుండా పాటించాలని, ఉల్లంఘించిన వా రిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి హెచ్చరించారు. యాజమాన్యాలు వివిధసేవలకు సంబంధించిన టారీఫ్‌లిస్టును తప్పకుండా సందర్శకులకు కనిపించేలా ప్రదర్శించా లన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-కమలాపూర్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అడిషనల్ డిఆర్డిఓ సుధీర్ అన్నారు. మంగళవారం మండలంలోని కమలాపూర్, ఉప్పల్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను నేరుగా మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని దళాలు నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు. రైతులు పండించిన సన్నరకం దాన్యానికి ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ గా ఇస్తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబోసి తేమ లేకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో బాబు, ఎస్సై వీరభద్రరావు, ఏపీఎం నారాయణ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కమిటీల్లో అన్నిపార్టీలకు అవకాశమివ్వాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులకు ఏర్పాటు చేయబోయే కమిటీల్లో అన్నిరాజకీయ పార్టీలకు సభ్యులుగా అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఇప్పగూడెంగ్రామంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగకపోగా రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఏలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల వరకు రుణమాఫీ త్వరగా చేయాలన్నారు. ఎన్నికలకు మునుపు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలు జాప్యం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధుల పదవీ కాలం ముగియడంతో, గ్రామ నూతన పాలకవర్గం లేకపోవడంతో గ్రామ పరిపాలన వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని, ప్రజా మౌళిక సదుపాయాలు కొరవడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. త్వరితగతిన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ కమిటీలలో ఏలాంటి మినహాయింపు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. పారదర్శకంగా పేదలకు ఇండ్ల పంపిణీ చేయాలని కోరారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఈనెల 24న సీపీఐ(ఎం) పార్టీ గ్రామ మహాసభ అమరజీవి కామ్రేడ్ ఎన్నకూస(తీగారం)నరసయ్య నగర్ లో జరుగుతుందని, మహాసభకు పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ. అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి ఆహల్య హాజరవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొడేపాక యాకయ్య, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, కమిటీ సభ్యులు కత్తుల రాజు, పొలాసు పరమేశ్, మంద మహేందర్, శాఖ కార్యదర్శులు పిట్టల నరేందర్, నెలమంచ రాంరెడ్డి, వంగపండ్ల సోమయ్య, రామగోని సతీష్, పొలాసు కిష్టయ్య, తొడెంగల ఐలయ్య, లింగనబోయిన రాజు, దాసరి కొమురయ్య, గొడిశాల యాదగిరి, చట్ల రాజు, మహేందర్, దైద కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చుంచు రాజేందర్‌కు పలువురి పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని దేవన్నపేటకు చెందిన డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తండ్రి వెంకటయ్య ఇటీవల మరణించగా రాజేందర్ ను మంగళవారం పలువురు నేతలు, ప్రభుత్వ అధికారులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు రాజేందర్ ను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో హసన్‌పర్తి ఆర్ఐ మహమ్మద్ ఫాజిల్, ముంజాల బిక్షపతి గౌడ్, కలకోటి మహేందర్, సోమిడి శ్రీనివాస్,బండి అశోక్, చుంచు నరేష్, సూధమల్ల భాస్కర్, కొమ్మాలు, బోయ అఖిల్ పాల్గొన్నారు.

బ్రహ్మచారి, శ్రీనివాస్‌లకు తీన్మార్ మల్లన్న సన్మానం

నవతెలంగాణ-పాలకుర్తి / బచ్చన్నపేట





వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి, పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మచారి, బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన దుప్పటి శ్రీనివాస్‌లను మంగళవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి పెడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కషిచేసిన పట్టభద్రులందరికి బ్రహ్మచారి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని నరసింగాపురంకు చెందిన కప్పల వీరాంజనేయులు మృతి చెందగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కప్పల రంగయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

8 సెల్ ఫోన్లతో పాటు 1.29 లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-పాలకుర్తి



పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్సు సిఐ రంజిత్ తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడిచేసి 8సెల్ ఫోన్లతో పాటు 1.29 లక్షలను స్వాధీనం చేసుకున్నారని పాలకుర్తి ఎస్ఐ ఎం లింగారెడ్డి తెలిపారు. పేకాట ఆడుచున్నారని సమాచారం తెలుసుకున్న టాస్క్ ఫోర్సు సీఐ రంజిత్ తన సిబ్బందితో దాడిచేసి 12 మందిని అరెస్టు చేశారని, ఆరుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. పేకాటరాయుళ్లపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-పాలకుర్తి



జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రం పాలకుర్తిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తి గ్రామానికి చెందిన తరాల మమత (30) గత మూడు సంవత్సరాలుగా మెడ నొప్పి, చాతి నొప్పితో బాధపడుతుందని తెలిపారు. దీంతో జీవితంపై విరక్తితో తన స్వగృహంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఇలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై లింగారెడ్డి తెలిపారు.

ఐదు విడతల డీఏలను విడుదల చేయాలి

నవతెలంగాణ-జనగామ

బకాయిపడిన ఐదు విడతల కరువు బత్యాన్ని విడుదల చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. డిఎస్ సి-2024 ద్వార నర్మెట్ట మండలంలో నియామకమైన నూతన ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించి ఆయన మాట్లాడారు. జులై 2023 నుండి రావలసిన పిఆర్ సిని ప్రకటించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల మనుగడకు ఆటంకంగా నున్న జివో 25 ను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు బి శివరాం, యం ఆంజనేయులు, యండి అప్సర్ పాల్గొన్నారు.

రూ. 10 నాణేలపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్

హైదరాబాద్: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తెలంగాణలోని 33 జిల్లాల్లో విస్తరించిన తన 430 శాఖలు మరియు 542 బీసీల ద్వారా రూ.10 నాణేల స్వీకరణపై రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (పిఎసి) నిర్వహించింది. ?10 నాణేల చట్టపరమైన చెల్లుబాటుకు సంబంధించి ఉన్న అపోహలను తగ్గించడం, రూ.10 నాణేలపై ఎక్కువ నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడే ఉద్దేశంతో పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ రిజర్వ్ బ్యాంకు, హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం సహకారాన్ని అందించింది. ఈ క్యాంపెయిన్‌లో బ్యాంక్ మొత్తం రూ.10.96 లక్షల విలువైన రూ.10 నాణేలను పంపిణీ చేసింది/మార్పిడి చేసింది. ఈ కార్యక్రమాన్ని మొదటిగా తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకు నిర్వహించింది. గత ఏడాది రూ.16.90 లక్షల విలువైన రూ.10 నాణేలు పంపిణీ చేయబడ్డాయి/మార్పిడి చేయబడ్డాయి.

దుబాయ్ నుండి టాప్ 10 దీపావళి బహుమతులు

హైదరాబాద్: దుబాయ్ దాని సందడిగా ఉండే మార్కెట్ ల నుండి ఆధునిక మాల్స్ వరకు, దాని గొప్ప సంస్కృతి మరియు శక్తివంతమైన స్ఫూర్తిని ప్రతిబింబించే ప్రత్యేకమైన మరియు అద్భుతమైన బహుమతుల శ్రేణిని అందిస్తుంది. సాంప్రదాయం, విలాసంతో మిళితమైన నగరం, దుబాయ్. దీపావళి కోసం పండుగ బహుమతులను కనుగొనడానికి సరైన గమ్యస్థానం. ఈ ఎంపిక చేసిన బహుమతులతో దుబాయ్‌ని మీ ఇంటికి తీసుకురండి, అవి మీ వేడుకలను మరింత శోభాయమానంగా మారుస్తాయి.

అమెజాన్.ఇన్‌లో ధనత్రయోదశి డీల్స్

బెంగళూరు: ఈ ధనత్రయోదశికి, సరికొత్త టెక్ గాడ్జెట్స్, ఆటోమొబైల్స్, గోల్డ్, పండగ అవసరాలపై ఉత్తమమైన అవసరాలను కోరుకునే కస్టమర్ల కోసం సమగ్రమైన షాపింగ్ గమ్యస్థానాన్ని అమెజాన్. ఇన్ అందిస్తోంది. 100% పిన్ కోడ్స్కు డెలివరీ అందచేయడం ద్వారా, స్టోర్ సాటిలేని ఎంపిక, సౌకర్యం ద్వారా షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది. అమెజాన్. ఇన్ శామ్సంగ్ గాలక్సీ, విడాతో సహా ధంతేరస్ స్టోర్లో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్స్, ఆధునిక టెక్, ఎథ్నిక్ దుస్తులు, గృహోపకరణాలు, శుభప్రదమైన డెకార్, సౌందర్య ఉత్పత్తులు, గోల్డ్ సహా విస్తృతమైన కలక్షన్ ఉంది. కస్టమర్లు యాపిల్, శామ్సంగ్, వన్ ప్లస్, తనిష్క్, టైటాన్, బిబా, హాకిన్స్, గివా, ఓలా, విడా వంటి ప్రముఖ బ్రాండ్స్ నుండి ప్రత్యేకమైన డీల్స్ను పొందవచ్చు, కల్యాణ్ జ్యువలర్స్ 24 క్యారెట్ గోల్డ్ బార్స్, తనిష్క్ ఈ గిఫ్ట్ కార్డ్, శ్రీరామ్ సాలిడ్ సిల్వర్ విగ్రహం, హాకిన్స్ కిచెన్ గిఫ్ట్ ప్యాక్ వంటి ఆఫర్లూ ఉన్నాయి.

పారిశ్రామికవేత్తలకు సమయం ఆదాకు.. గో డాడీ ఐరో సొల్యూషన్ సహాయం

హైదరాబాద్: చిన్న వ్యాపారాల కోసం, ప్రతి సెకను ఆదా చేయడం, ఖర్చు చేసే ప్రతి రూపాయి సద్వినియోగం కావటం ఆ వ్యాపార మనుగడ, అభివృద్ధి చెందడం మధ్య వ్యత్యాసం చూపుతుంది. గోడాడీ ఇటీవల 94శాతం భారతీయ చిన్న వ్యాపార యజమానులు తమ వ్యాపారాలలో ఏఐని జోడించడం ద్వారా సానుకూల ప్రభావం చూడగలుగుతున్నారని కనుగొంది. గోడాడీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లౌరా మెస్సర్స్మిట్ మాట్లాడుతూ... ఏఐ-శక్తితో కూడిన గోడాడీ ఐరో, నిరంతరం అభివృద్ధి చెందుతుందని, మెరుగు పడుతుందన్నారు. చిన్న వ్యాపారాలు తాజా సాంకేతికతలో ముందంజలో ఉండేలా చూస్తుందన్నారు. చిన్న వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బంది లేని, స్పష్టమైన పరిష్కారాలను అందించడం ద్వారా మనకు తెలిసిన రీతిలో వాడుక పరంగా సౌలభ్యంతో సరికొత్త ఏఐ సాంకేతికతను మిళితం చేసే అత్యాధునిక సాధనాలతో వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం తమ లక్ష్యమన్నారు.

39 దేశాలకు కేర్ ఎడ్జ్ సావరిన్ రేటింగ్స్

ముంబై: భారతదేశంలోని ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలలో ఒకటైనకేర్ రేటింగ్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ కేర్ ఎడ్జ్ 39 దేశాలకు సావరిన్ రేటింగ్స్ ఆఫ్ గ్లోబల్ ఎకానమీస్ యొక్క సావరిన్ రేటింగ్లపై తన నివేదికను ఈరోజు ఆవిష్కరించింది. కేర్ ఎడ్జ్ భారతదేశానికి బిబిబిం దీర్ఘకాలిక విదేశీ కరెన్సీ రేటింగ్ను కేటాయించింది, ఇది భారత ఆర్థిక వ్యవస్థ యొక్క స్థితిస్థాపకమైన పోస్ట్-పాండమిక్ రీబౌండ్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడిపై పెరిగిన దృష్టి ఆధారంగా. ఔట్లుక్ సాధారణ ప్రభుత్వ రుణంలో అంచనా వేయబడిన తగ్గింపుకు కారణమవుతుంది, అయినప్పటికీ క్రమంగా, ఆరోగ్యకరమైన నామమాత్రపు జిడిపి వృద్ధికి సహాయం చేస్తుంది మరియు ఆర్థిక ఏకీకరణపై దృష్టిని కొనసాగించింది. కేర్ ఎడ్జ్ జిడిపికి సాధారణ ప్రభుత్వ రుణాన్ని 2030 నాటికి 78%కి మరియు 2035 నాటికి 73.5%కి తగ్గించాలని అంచనా వేస్తుంది. అయినప్పటికీ, ఇప్పటికీ ఎలివేట్ చేయబడిన సాధారణ ప్రభుత్వ రుణం మరియు బలహీనమైన రుణ స్థోమత కీలకమైన క్రెడిట్ పరిమితులుగా మిగిలి ఉన్నాయని విశ్వసిస్తోంది కేర్ ఎడ్జ్ గ్లోబల్ ప్రకారం, భారతదేశం యొక్క క్రెడిట్ మదింపు దాని పెద్ద మరియు విభిన్న ఆర్థిక నిర్మాణంతో పాటు దాని ఆరోగ్యకరమైన వృద్ధి పనితీరు నుండి లాభాలను పొందుతుంది. కేర్ ఎడ్జ్ రాబోయే కొన్ని సంవత్సరాలలో జిడిపివృద్ధిని 6.5-7% పరిధిలో అంచనా వేస్తోంది. అదనంగా, భారతదేశం అధిక విదేశీ మారక నిల్వలు మరియు తక్కువ స్థాయి బాహ్య రుణాలు దాని మొత్తం క్రెడిట్ ప్రొఫైల్కు మద్దతు ఇచ్చే అనుకూలమైన బాహ్య స్థితికి దోహదం చేస్తాయి. అయినప్పటికీ, ఈ సానుకూలతలు అధిక సాధారణ ప్రభుత్వ రుణం మరియు బలహీనమైన రుణ స్థోమతతో సమతుల్యంగా ఉంటాయి. దేశం తక్కువ తలసరి ఆదాయం మరియు అధిక చమురు దిగుమతి ఆధారపడటం (దిెక్85%) కలిగి ఉంది, ఇది ప్రపంచ చమురు ధరల షాక్ల నుండి ఉత్పన్నమయ్యే దాని దుర్బలత్వాన్ని పెంచుతుంది.

తన డిక్షనరీ పోర్ట్ ఫోలియోకు 13వ భారతీయ భాషను జోడించిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్

హైదరాబాద్: తమిళం, సంస్కృత, తెలుగు, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, పాళీ, ప్రాకృతం, అస్సామీ, బెంగాలీ, ఒడియా భాషలను కలుపుకుని కేంద్ర మంత్రివర్గం గత వారం భారతదేశపు క్లాసికల్ లాంగ్వేజెస్ జాబితాను 11కి విస్తరించింది. 2005లో క్లాసికల్ హోదాను పొందిన సంస్కృతాన్ని ప్రోత్సహించడానికి విద్యా మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. ఈ కొత్త ఆక్స్ఫర్డ్ సంస్కృతం-హిందీ-ఇంగ్లీష్ డిక్షనరీలో సంస్కృతం నేర్చుకునే వారి కోసం జాగ్రత్తగా ఎంపిక చేసిన 25,000 పదాలు ఉన్నాయి. పదాల ఔచిత్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి సంస్కృత విద్యార్థి ఇప్పటి నుండి పదేళ్లలో సింపుల్ స్టాండర్డ్ సంస్కృతంలో నిష్ణాతులవ ఎతారు. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుమంత దత్తా మాట్లాడుతూ... ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్, భాషా వైవిధ్యం, జ్ఞాన వ్యాప్తికి ప్రపంచ నిబద్ధతను పెంపొందించడం, భాషల పరిరక్షణ, సుసంపన్నత కోసం అంకితం చేయబడిం దన్నారు. ఈ త్రిభాషా నిఘంటువు భాషా అభ్యాసాన్ని, మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడంలో తమ నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఎన్ఎస్ఈపీ 2020, ఎన్సీఎఫ్ 2023 మార్గదర్శకాలకు అనుగుణంగా సంస్కృతం నేర్చుకునే ప్రయాణాన్ని ప్రారంభించే విద్యార్థులకు ఇది విలువైన వనరు అన్నారు. ఓయూపీ పబ్లిషింగ్ హిస్టరీ, రిచ్ లెగసీలో ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు ముఖ్యమైన భాగం, మమ్మల్ని ప్రపంచంలోని ప్రముఖ డిక్షనరీ పబ్లిషర్గా మార్చాయన్నారు. 50కి పైగా భాషల్లో ప్రచురించబడిన ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భాషా అభ్యాసకులకు విశ్వసనీయ వనరుగా ఉన్నాయన్నారు.


రూ 47.65 కోట్ల లాభాన్ని ఆర్జించిన ఒలెక్ట్రా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఈ ఏడాది సెప్టెంబర్ 30తో ముగిసిన రెండో త్రైమాసికానికి రూ 47.65 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఈ మేరకు సోమవారం కంపెనీ తన ఫలితాలను ప్రకటించింది. త్రైమాసికంలో అధిక డెలివరీల ఫలితంగా గణనీయమైన ఆదాయ వృద్ధి నమోదు చేసిందని కంపెనీ తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 90 శాతం పెరుగుదలను సూచిస్తుంది. గత ఏడాది 154వాహనాలను డెలివరీ చేయగా, ఈ ఏడాది 315 ఎలక్ట్రిక్ వాహనాలను పంపిణీ చేసిందని పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం రూ. 26.57 కోట్లతో పోలిస్తే 144 శాతం పెరుగుదలతో రూ.64.83 కోట్ల ఆదాయం పెరిగిందని వెల్లడించింది. మొత్తంగా రూ. 47.65 కోట్ల లాభం వచ్చిందని తెలిపింది.

15 రోజుల్లో డ్రోన్ పాలసీ

- ఓర్వకల్లులో హబ్
- సమ్మిట్ ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- అబ్బురపర్చిన విన్యాసాలు



అమరావతి: పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తల నుండి సలహాలు, సూచనలు తీసుకుని 15 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ డ్రోన్ పాలసీని ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ, ఎపి డ్రోన్ కార్పోరేషన్ సంయుక్తంగా మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో 300 ఎకరాలను డ్రోన్ హబ్ కోసం కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. హబ్ ఏర్పాటు అనంతరం 35 వేల మందికి డ్రోన్ పైలట్లగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ హబ్‌లోనే డ్రోన్ల తయారీ రంగాన్ని ప్రారంభిస్తామని, దీనికి సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డ్రోన్ సిటి ఆఫ్ ఇండియాగా అమరావతిని తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే కాలమంతా డేటాదేనని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్‌తో డేటా ను ఉపయోగించి నిర్దిష్టమైన సమాచారాన్ని పొందవచ్చని చెప్పారు. ఎపి డ్రోన్ కార్పొరేషన్ సీఎం సమక్షంలో క్వాలిటి కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తిరుపతి ఐఐటిలతో ఎంఒయూ కుదుర్చుకుంది. డ్రోన్ ఎకో సిస్టమ్ కొరకు స్ట్రాటజీ ఫ్రేమ్ వర్క్ కాన్సెప్ట్ పేపర్‌ను విడుదల చేసిన అనంతరం డ్రోన్ ఎక్స్‌పోను సిఎం చంద్రబాబు ప్రారంభించారు.

ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఎపి : రామ్మోహన్‌నాయుడు

ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి బాధితులకు ఆహారం, నీరు పంపిణీ చేయడం సరికొత్త విప్లవమన్నారు. దీనిపై ప్రధాని మోడీ సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. దేశంలో పదేళ్ల కిందట 74 ఎయిర్ పోర్టులుంటే ఇప్పుడు ఆ సంఖ్య 157కు చేరిందన్నారు. పౌర విమానయానం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి వుంలున్‌మంగ్ వుల్నమ్, డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు స్మిత్ షా, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐ అండ్ ఐ శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, డ్రోన్ కార్పోరేషన్ ఎండి కె.దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన డ్రోన్ షో: ఐదు గిన్నిస్ రికార్డులు

ఈ సదస్సు అనంతరం కృష్ణా నది తీరాన పున్నమి ఘాట్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన డ్రోన్ షో ఆహుతులను అకట్టుకుంది. 5,500 డ్రోన్లతో రంగురంగుల కాంతుల్లో అనేక చిత్రాలను ప్రదర్శించారు. డ్రోన్ షో గురించి విస్తృత ప్రచారం నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో జనం కృష్ణా తీరానికి తరలివచ్చారు. విజయవాడలోని ఐదు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ డిస్‌ప్లేల ముందు కూడా ప్రజలు బారులు తీరి డ్రోన్‌షోను తిలకించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన లేజర్‌షో, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ బుక్ ప్రతినిధులు అమరావతి డ్రోన్‌షో చరిత్ర సృష్టించినట్లు ప్రకటించారు. అమరావతి డ్రోన్‌షోలో ఐదు గిన్నిస్ రికార్డులు నమోదైనట్లు వారు తెలిపారు. లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ సృష్టికి, లార్జెస్ట్ ఫ్లేస్ ఫార్మేషన్ డ్రోన్లతో అతిపెద్ద జెండా ప్రదర్శన, ఏరియల్ లోగోల్లో ఈ రికార్డులకు సంబంధించిన సర్టిఫికేట్లను వారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశారు. అంతకుముందు డ్రోన్ షోను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర పౌర విమానయాల శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. అమరావతి డ్రోన్ హ్యాక్‌థాన్‌లో విజేతలుగా ఎంపికైన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రైజ్ మనితోపాటు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మంత్రులు కె.అచ్చెన్నాయుడు, బిసి జనార్ధనరెడ్డి, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయం



ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

- పోలీసు రిక్రూట్‌మెంట్, ఆర్మీ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు
- పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎస్సీ, ఎస్టీ హబ్ సెల్ ఏర్పాటు :నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిరుద్యోగ యువతకు ఉపాధిపై నిర్వహించిన అవగాహనా సదస్సును ఎంపీ డాక్టర్ మల్లు రవితో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కుచకుళ్ల రాజేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. పార్లమెంట్ పరిధిలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, ఆర్థికంగా ఎలా బలపడాలి, వారి ప్రాంతాలకు ఎలాంటి పరిశ్రమలు కల్పించాలనే వాటిపై అవగాహనా సదస్సు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. దేశంలోనే మొదటిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అవగాహనా సదస్సు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు, బలహీన వర్గాల యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో దేశంలోని వివిధ ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో స్థానిక ఎన్జీవో సంస్థ అవార్డు సహకారంతో అవగాహనా సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశంలోని వివిధ రకాల బ్యాంకులు అందిస్తున్న రుణాలు, సబ్సిడీలతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించడానికి కావాల్సిన వనరులు, నైపుణ్యాలు, పెట్టుబడి తదితర పలు అంశాలపై వివరించారు. బ్యాంకుల చైర్మెన్‌లతో మాట్లాడి స్థానిక యువతకు బ్యాంకులు త్వరితగతిన రుణాలు అందించేలా చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ ద్వారా జిల్లాకు ఒకటి చొప్పున ఏడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నామని హామీ ఇచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, మెగా రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఒబెదుల్లా కొత్వాల్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లా కలెక్టర్లు, మూడు జిల్లా అదనపు కలెక్టర్లు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు, జాతీయ, రాష్ట్ర, జిల్లాల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టీజీఎస్పీ కానిస్టేబుళ్లకు ఒకే చోట డ్యూటీ వేయాలి

- ఆయా కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల నిరసన
- కుటుంబాలకు దూరమవుతున్నారని ఆందోళన
- ఖమ్మం ప్రధాన రహదారి గవిచర్ల క్రాస్ వద్ద ఆందోళన
- అడ్డుకున్న స్థానిక పోలీసులు



నవతెలంగాణ-సంగెం

మామునూర్ ఫోర్త్ బెటాలియన్ టీజీఎస్పీలో పని చేసే కానిస్టేబుళ్లకు కనీస సెలవులు ఇవ్వకుండా, కుటుంబాలకు దూరం చేస్తూ వెట్టిచాకిరీ చేయిస్తున్నారంటూ ఆయా కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మంగళవారం వరంగల్ జిల్లా ఖమ్మం ప్రధాన రహదారి రంగశాయిపేట-గవిచర్ల క్రాస్‌రోడ్ వద్ద సుమారు 25 నుంచి 35 మంది రిజర్వుడ్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీజీఎస్పీలో పని చేసే వారికి సివిల్, ఏఆర్ లాగా ఒకే దగ్గర ఐదేండ్లు డ్యూటీ ఉండి కుటుంబాన్ని చూసుకునేలా మార్పు తేవాలని కోరారు. రిజర్వుడు పోలీసుల బాధలను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించారు. పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కొత్త డీజీపీ కానిస్టేబుళ్లను కుటుంబాలకు దూరంచేసే నిర్ణయం తీసుకోవడంపై కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. కాగా, నిరసన విషయం తెలుసుకున్న ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్.. నిరసన తెలుపుతున్న ప్రదేశానికి చేరుకుని కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి వారిని కమాండెంట్ ఆఫీస్‌కు తరలించారు. అక్కడ వారితో ఆయన మాట్లాడినట్టు సమాచారం. ఇదిలా ఉండగా కానిస్టేబుళ్ల భార్యలు నిరసన తెలుపుతున్నారన్న విషయాన్ని గ్రహించిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా ఫోర్త్ బెటాలియన్ నుంచి నిరసనకారులు ఒక్కొక్కరు ఆటోల్లో గవిచర్ల క్రాస్‌రోడ్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు.

భవిష్యత్ అవసరాల మేరకు ప్రతిపాదనల్లో మార్పులు

- టీవీవీపీ హాస్పిటళ్ల పై అస్కి ప్రతిపాదనలకు మంత్రి దామోదర సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్‌గా బలోపేతం చేయడానికి అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) రూపొందించిన ప్రతిపాదనల్లో మార్పులు చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. మంగళవారం మంత్రి టీవీవీపీ హాస్పిటళ్ల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్పుల సమయంలో ఓపీ, ఐపీ, బెడ్ల సంఖ్యను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం ఆస్పత్రుల్లో క్లినికల్, నాన్ క్లినికల్ స్టాఫ్ పాటర్న్ ఉండాలని తెలిపారు. అదనపు పోస్టుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సర్వీస్ మ్యాటర్, ఉద్యోగుల పదోన్నతుల్లో న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. వీవీపీని సెకండరీ హెల్త్‌కేర్ డైరెక్టరేట్‌గా మార్చడం కోసం రూపొందించిన ప్రతిపాదనలపై ఆస్కి కన్సల్టెంట్స్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

చాలాచోట్ల డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ టీచింగ్ హాస్పిటల్స్ కిందకు వెళ్లిపోయాయనీ, కొన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు వీవీపీ పరిధిలోకి వచ్చాయని అధికారులు మంత్రికి తెలిపారు. వీవీపీ పరిధిలోకి వచ్చిన పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు అవసరమైన స్టాఫ్‌తోపాటు, ఏమేం పరికరాలు అవసరమో ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి సూచించారు. జనరల్ మెడిసిన్, సర్జరీ, గైనిక్, పీడియాట్రిక్ వంటి బేసిక్ వైద్య సేవలు అన్నీ వీవీపీ హాస్పిటళ్లలో అందుబాటులో ఉండాలన్నారు. 85 శాతం మంది రోగులకు జిల్లాల్లోనే వైద్యం అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యం అని, ఈ లక్ష్యం నెరవేరాలంటే జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు.

త్వరలో వరంగల్ హాస్పిటల్స్ పర్యటించనున్న మంత్రి

హన్మకొండలోని కాకతీయ మెడికల్ కాలేజీ, దానికి అనుబంధంగా ఉన్న ఎంజీఎం, సీకేఎం, జీఎంహెచ్, టీబీ, కంటి దవాఖానాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షించారు. ఎంజీఎం హాస్పిటల్‌లో రోగుల ఇక్కట్లపై ఆరా తీసిన మంత్రి, అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఎన్నికోట్లు ఖర్చు చేసినా, అంతిమంగా ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులు, డాక్టర్లదేనన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలనీ, వాటిని పరిష్కరించే బాధ్యత తమదన్నారు. ఏయే సమస్యలు ఉన్నాయో, ఏమేం అవసరాలు ఉన్నాయో రెండ్రోజుల్లో పూర్తి వివరాలతో ప్రతిపాదనలు అందించాలని మంత్రి ఆదేశించారు. కొత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి వచ్చే వరకూ ఇప్పుడున్న హాస్పిటల్స్‌లో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలన్నారు. ఇందుకోసం అవసరమైన రిపేర్లు చేయించాలని అధికారులకు సూచించారు. పేషెంట్ల పట్ల సానుభూతితో, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అధికారుల మధ్య సమన్వయ లోపం ఉండకూడదని తెలిపారు. త్వరలో స్వయంగా తానే ఎంజీఎంకు వస్తాననీ, అన్ని వార్డులు పరిశీలిస్తానని మంత్రి తెలిపారు. కేఎంసీ పరిధిలోని 5 హాస్పిటళ్లలో 1,525 బెడ్లు అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు వివరించారు. ఇందుకు అనుగుణంగా ఏమేం కావాలో ప్రతిపాదనలు పంపాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, డీఎంఈ (అకాడమిక్) శివరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలే లక్ష్యం

- ప్రతి పంచాయతీని సమర్థ, పారదర్శక, బాధ్యతాయుత కేంద్రంగా మారుస్తాం
- జీపీలకు 22,164 కంప్యూటర్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం : కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేస్తామనీ, సమర్థవంత, పారదర్శక, బాధ్యతాయుత కేంద్రంగా ప్రతి పంచాయతీని మారుస్తామని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ అన్నారు. పంచాయతీ సమ్మేళన్ సిరీస్‌లో భాగంగా హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో 'జీవన సౌలభ్యం.. చివరి అంచెవరకూ మెరుగైన సేవలు' అనే అంశంపై తొలి ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్వావలంబనకు, ప్రజలు స్వచ్ఛందంగా పన్ను చెల్లించే దుకు సమర్థవంతమైన సేవలందించడం కీలకమని చెప్పారు. అప్పుడే సొంత ఆదాయ మార్గాల ద్వారా పంచాయతీలు స్వావలంబన సాధించగలుగుతాయన్నారు. సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తోన్న రాష్ట్రాల్లో అనుసరిస్తున్న నమూనా ప్రక్రియలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేసే కృషి జరగాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకూ కంప్యూటర్లు అందుబాటులో లేని వివిధ రాష్ట్రాల్లోని గ్రామ పంచాయతీలకు 22,164 కంప్యూటర్లను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. 3,301 గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చిందని గుర్తుచేశారు. ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో సానుకూల మార్పును తీసుకురావాల్సిన బాధ్యత పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని నొక్కి చెప్పారు. పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులను అత్యాధునిక పరికరాలు, సాంకేతికతో సన్నద్ధం చేయడం ద్వారా క్షేత్రస్థాయి నుంచే పరిపాలనా విప్లవానికి రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అలోక్ ప్రేమ్ నగర్ మాట్లాడుతూ..ఎస్‌బీఐకి చెందిన సర్వీస్‌ప్లస్, యునిసెఫ్‌కు చెందిన రాపిడ్ ప్రోతో సహా వివిధ డిజిటల్ సదుపాయాల గురించి ప్రస్తావించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగించడం, సహకార అభ్యసనపై దృష్టి సారించడం వల్ల భవిష్యత్ పంచాయతీ సమ్మేళనాల్లో జరిగే ప్రాంతీయ వర్క్‌షాప్‌లకు కొత్త ప్రామాణికతను నిర్దేశించవచ్చునన్నారు. భాషిని ప్లాట్‌ఫామ్ ద్వారా హైదరాబాద్ పంచాయతీ సమ్మేళనాన్ని బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగుతో సహా పదకొండు భాషల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. దీంతో అన్ని భాషల వారికి అవసరమైన సమాచారాన్ని సమర్థవంతంగా అందించగలుగుతామన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ.. సృజనాత్మక విధానాల పై చర్చించడం, క్షేత్రస్థాయిలో సేవలను పెంపొందించడం కోసం అనుభవాలను పంచు కోవడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మిజోరం, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని ప్రజలకు సేవలందించడంలో సవాళ్లు, అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

5 శాతం పెరిగిన గృహ విక్రయాలు

- గత మూడు నెలల్లో 8 నగరాల్లో 87,108 యూనిట్ల సేల్ : నైట్ ఫ్రాంక్ ఇండియా

న్యూఢిల్లీ: జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎనిమిది ప్రధాన నగరాల్లో గృహాల వి క్రయాలు 5 శాతం వృద్ధిని నమోదు చేశా యి. రూ.1కోటికి పైగా ఖరీదు చేసే ప్రీమియం హౌసింగ్కు డిమాండ్ కారణంగా హౌసింగ్ విక్రయాలలో పెరుగుదల ఉంది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతం మినహా అన్ని మార్కెట్లలో గృహాల విక్రయాలు వృద్ధిని చూశాయి. రియల్ ఎస్టే ట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా గురువారం వెబినార్ ద్వారా 2024 క్యాలెండర్ ఇయర్ మూడో త్రైమాసికానికి తన నివేదిక 'ఇండియా రియల్ ఎస్టే ట్ నివేదికను విడుదల చేసింది. రెసిడెన్షియల్ మా ర్కెట్లో మొమెంటం 2024లో బాగా పెరిగింది. వ ర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్స్ను ఉద్దేశించి నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బైజల్ మాట్లాడుతూ, రూ.1 కోటి కంటే ఎక్కువ ఖరీదు చేసే ప్రీమియం హౌసింగ్లకు డిమాండ్ కారణం గా హౌసింగ్ అమ్మకాల వృద్ధి వ చ్చింది. సవాళ్ల కారణంగా ఈ కే టగిరీలో అమ్మకాలు క్షీణించా యన్నారు. నివేదిక ప్రకారం, ఢి ల్లీ ఎన్సిఆర్ మినహా అన్ని మా ర్కెట్లలో గృహాల విక్రయాలు పెరి గాయి. ఇక్కడ అమ్మకాలు 7 శా తం వార్షికంగా తగ్గాయి. ముం బైలో అత్యధికంగా 24,222 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. పెద్ద మార్కెట్లలో బెంగళూరులో అత్యధికంగా 14,604 యూనిట్లతో 11% వృద్ధిని సాధించింది. పుణెలో గృహాల విక్రయాలు 1% పె రిగి 13,200 యూనిట్లకు చేరుకోగా, హైదరాబాద్ లో డిమాండ్ 9% పెరిగి 9,114 యూనిట్లకు చేరు కుంది. అహ్మదాబాద్లో 11% వృద్ధితో 4,578 యూనిట్లకు చేరుకోగా, కోల్కతాలో 14% వృద్ధితో 4,309 యూనిట్లకు చేరుకుంది.